# టోనీ అలామో క్రైస్తవ పరిచర్య

అంతర్జాతీయ వార్తాపత్రిక

నూతన యెరూషలేం అంతర్జాతీయ సంఘాలు

పాస్టర్ టోనీ అలామో | 2005లో తిరిగి రాయబడింది | సంపుటం 05900




*ఫొటో: ఆర్కన్సాస్ రాష్ట్రంలోని టెక్సార్కానా నగర సమీపగ్రామమైన ఫౌక్ నగర పురపాలక సభ్యులు పాస్టర్ టోనీ అలామో (కుడి ప్రక్క) గారితో పైచిత్రంలో ఉన్నారు. ఎడమ నుండి కుడి వైపుకు: హెలెన్ స్మిత్, వాండా హేరీస్, మెలనీ బాటంస్, గౌరవనీయులైన మేయరు సెసిల్ స్మిత్, మరియు పాస్టర్ టోనీ అలామో.*

*2004 క్రిస్మస్ రోజున ఈచిత్రం తీయబడింది.*

*ఈ సాహిత్యాన్ని పాస్టర్ అలామో మొదట 1994లో రాశారు. దీన్ని ఇటీవల ఏప్రిల్ 2005లో తిరిగి రాశారు.*

# భూకంపం

## రచయిత:

## టోనీ అలామో

పరలోకంలో ప్రవేశించాలంటే మొదట మనం పాపుల మని గ్రహించి, మన పాపాల్ని దేవుని యొద్ద ఒప్పుకుని, పశ్చాత్తాప పడాలి.[1] తర్వాత పరిశుద్ధాత్మ దేవునిచే క్రమశిక్షణ పొందబడేటట్లు మనం ఆయనకు విధేయత చూపాలి.[2] దేవుడు తాను ప్రేమించిన వారిని శిక్షించి, క్రమశిక్షణలో ఉంచుతాడని దేవుడు తన స్వంత మాటల్లో చెప్పినట్లుగా, బైబిల్ లో చెప్పబడింది.[3] "ప్రభువు తాను ప్రేమించువానిని శిక్షించి తాను స్వీకరించు ప్రతి కుమారుని దండించును" (హెబ్రీ 12:6). "దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయకుమారునిగా [క్రీస్తు దేవుని సంపూర్ణవాక్యమై యున్నాడు]

(తరువాయి భాగం 2వ పేజీలో)

**1** కీర్తన 32:5, 34:14; సామెత 1:22–23, 28:13; యెషయా 55:6–7; యిర్మీయా 3:12–14, 26:3,13; యెహెజ్కేలు 18:21–23, 30–32, 33:11; యోవేలు 2:12–13; యోనా 3:4–10; మత్తయి 3:1–2, 4:17, 9:10–13, 10:32; లూకా 13:1–5, 24:45–46; అ. కా. 2:37–41, 3:19, 17:30; రోమా 2:4–9, 11, 10:9–10; 2 తిమోతి 2:25–26; 1 యోహాను 1:9 **2** లేవీ 19:17–18; ద్వితీ 8:2–3; మత్తయి 5:44–55, 10:37–39, 16:24–26; లూకా 5:11, 27–28, 9:23–25, 14:26–27, 33, 18:28–30; యోహాను 12:24–26; రోమా 8:1–14, 35–37, 13:11–14; 1 కొరింథీ 9:26–27, 15:30–31, 57–58; 2 కొరింథీ 4:8–18, 5:15, 6:4–10, 12:9–10, 13:4; గలతీ 2:20, 5:16–17, 24; ఫిలిప్పీ 2:3–8, 3:7–11; కొలస్స 3:5–25; 2తిమోతి 2:4; తీతు 2:12; హెబ్రీ 11:8, 13–16, 24–26, 35–38, 13:12–14; యాకోబు 4:7–10; 1 పేతురు 4:1–2; 1 యోహాను 2:15–17; ప్రకటన 7:13–17, 12:11 **3** ఆది 6:1–2, 5–8, 13–17, 7:4, 10–12, 19:12–13, 24–26; నిర్గమ 32:1–11, 19–20, 26–28, 33–35; లేవీ 26:14–46, సంఖ్యా 11:1, 33, 25:1–9, 32:13; ద్వితీ 11:16–17, 28:15–68, 32:4–6, 15–42, న్యాయాధి 1:27–36, 2:10–23, 3:5–30, 4:1–7, 6:1–14, 10:6–16; 1 సమూ 15:1–29, 28:7–8, 15–19; 2 దిన 29:6–8; కీర్తన 11:5, 34:18, 51:17, 78:30–35, 88:15–18, 105:16–21; యెషయా 51:17; యిర్మీయా 4:3–4, 21:5–7, 11–14, 25:15, 32:30–36, 42:15–18; విలాప 2:1–7, 3:1–26, 31–33, 38–50, 4:11–22; యెహెజ్కేలు 5:11–17, 6:13–14, 7:1–12; అ.కా. 5:1–11; రోమా 5:3–5; 1 కొరింథీ 6:9–10, 11:32; 2 కొరింథీ 4:15–18; హెబ్రీ 12:5–13; 1 పేతురు 5:10; ప్రకటన 3:14–12, 21:8

## ఘనా

దేవుని సేవకుడా,

యేసు నామమునందు వందనాలు. దేవుని శక్తిలో మీరు ఆశీర్వదించబడి, మరియు ఐశ్వర్యవంతుడివిగా ఈ ఉత్తరం అందుకోవాలని నా ప్రార్ధన. నాదేశమైన ఘనా లో టోనీ అలామో క్రైస్తవ పరిచర్యల అంతర్జాతీయ వార్తాపత్రిక చాల జీవితాల్ని మారుస్తూ ఉంది. దేవుని విషయాల్ని అర్ధం చేసుకోవడంలో క్రొత్త మెట్టుకు నేను ఎదిగేట్లు ఈ పత్రిక నా ఆత్మీయజీవితంలో చాల సహాయం చేసింది. మీ వార్తాపత్రికను నాస్నేహితుడు నాకిచ్చాడు. నేను కూడ అలాగే చాలమందికి దీన్ని అందించాను. నేను ఈ పత్రికను ఎవరెవరికిచ్చానో వాళ్ళందరు యేసును వారి ప్రభువు గా స్వీకరించారు. దేవునికి మహిమ కలుగును గాక. ఇంకా ఇన్నో ఆత్మలను రక్షించుటకు మరికొన్ని పత్రికలను దయచేసి మీరు మాకు పంపగలరు. మీ సేవను చూచుటకు నన్ను అక్కడకు రానివ్వవలసిందిగా కోరుకుంటున్నాను.

క్రీస్తునందు మీ,

ఓ. బి. అగోనా స్వేద్రు, ఘనా

ఇది పాస్టర్ అలామో రచించిన "మెస్సయ్య" అను పుస్తకం నుండి ప్రచురించిన సీరియల్ లో 23 వ భాగం. ఈ పుస్తకం అంతా పూర్తిగా ఇక్కడ ప్రచురించేవరకు ఈ సీరియల్ కొనసాగుతుంది.

### ప్రచురణలో మహాద్భుతం

# మెస్సయ్య

## బైబిలు ప్రవచనాల ప్రకారం

**"ప్రవక్తలందరు ఆయననుగూర్చి సాక్ష్యమిచ్చుచున్నారనెను" (అ. కా. 10:43).**

**"గ్రంథపు చుట్టలో నన్నుగూర్చి వ్రాయబడినది" (కీర్తన 40:7; హెబ్రీ 10:7).**

**(బి) యెషయా 53 (గత సంచిక తరువాయి)**

**(5) మెస్సయ్య యొక్క అసాధారణమైన పుట్టుక, ఆయన ఆత్మీయ ఎదుగుదలను గూర్చి, యెషయా 53:2లో ఇలా వ్రాయబడింది:** "లేతమొక్కవలెను ఎండిన భూమిలో మొలిచిన మొక్కవలెను అతడు [యేసు] ఆయన [తండ్రి] యెదుట పెరిగెను [క్రీస్తు పుట్టినపుడు ఈ ప్రపంచంలో ఆత్మీయవివేకము, దాన్ని అర్ధం చేసుకోడం అనేవి లేనేలేవు]". ఆత్మీయులమైన మనలో క్రీస్తుపెరుగుదల దేవుడు ఇంకా ఎక్కువ చేయునట్లు మనకు ఆహారపానీయాలనిచ్చేవాడే పరిశుద్ధాత్మ.[1] ఆత్మీయ ఆహారపానీయాలు లేని చీకటి ప్రపంచమైన ఎండుభూమిమీదకు క్రీస్తు వచ్చాడు.[2] ఆకాలంలో త్రిత్వమైన దేవుడు నివసించింది మానవులందరిలో యేసు ఒక్కడిలో మాత్రమే.[3]

క్రీస్తు జననం ఎన్నో రకాలుగా అద్భుతమైంది.

(తరువాయి భాగం 5వ పేజీలో)

**1** కీర్తన 36:7–9, 46:4; యెషయా 12:3, 44:3–5, 55:1; యిర్మీయా 17:13; యెహెజ్కేలు 47:1–12; యోహాను 6:35, 7:37–39, 10:9; ప్రకటన 21:6, 22:1–2, 17 **2** కీర్తన 107:35–37; యెషయా 32:2–3, 44:2–4; హొషేయ 10:12 **3** మత్తయి 1:18–20, 23, 9:2–8, 12:18, 28, 15:30–31; లూకా 2:40, 4:1, 5:24; యోహాను 1:4, 14, 16, 3:15–16, 34–36, 5:25–26, 6:33, 35, 47, 63, 10:30, 37–38, 11:25–26, 14:6, 8–11; అ. కా. 10:38; రోమా 8:29

# భూకంపం

(1వ పేజీ తరువాయి)

పుట్టిన వాని యందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను." (యోహాను 3:16).

భూమిమీద పాపుల్ని శిక్షించటానికి దేవుడు ప్రతిసారి తెగుళ్ళను పంపుతూ వచ్చారు. ఆయన తన పధ్ధతిని ఎప్పుడు మార్చలేదు.[4] ఆయన "నిన్న, నేడు, యుగయుగములకు ఏకరీతిగా ఉన్నాడు" (హెబ్రీ 13:8). తండ్రి తన బిడ్డలు రక్షింపబడుటకుగాను వారిని శిక్షించినట్లు ఈనాడు పరిశుద్ధాత్మ దేవుడు భూమిమీద నివశించే కోట్లాది ప్రజల ఆత్మల్ని రక్షించే నిమిత్తం తెగుళ్ళను పంపిస్తున్నాడు.[5] మనం దేవుని వాక్య ప్రకారంగా జీవించాలని నిర్ణయించుకునేవరకు దేవుడు మనల్ని క్రమశిక్షణ చేస్తాడు. దేవుడు తన రూపంలో, తన పోలిక చొప్పున సృష్టింపబడిన ప్రజల్ని, మారుమనస్సు, రక్షణలోకి తేవటానికి శిక్షిస్తూ ఉన్నాడు. పరిశుద్ధాత్మ శిక్షను కృతజ్ఞతాభావంతో స్వీకరించకపోతే, మనం పరలోకంలో ఉంటామనే అత్యున్నత బహుమానం మనకసంభవం.[6] తండ్రితో కూడా క్రీస్తును పరిశుద్ధాత్మ ద్వారా మన హృదయాల్లోకి, ఆత్మల్లోకి స్వీకరించాలి. అప్పుడు పరిశుద్ధాత్మ మనలో నివసించటం ద్వారా తండ్రి కుమార పరిశుద్ధాత్మలు ఆశించినట్లు ఉండగలం.[7]

నిష్ప్రయోజనమైన పాత జీవితాన్ని త్యజించాలని పరిశుద్ధాత్మ దేవుడు కోరుతున్నాడు. అప్పుడు మనం పరిశుద్ధాత్మ ద్వారా తండ్రి కుమారుల యందు, పరిశుద్ధాత్మ దేవుడు మనలో, మన ద్వారా పనిచేయడం వలన పునరుత్థాన నూతన జీవులమవ్వగలం.[8] అప్పుడు అపోస్తలుడైన పౌలు చెప్పినట్లు మనమేమిచేసినా, అది చేసేది మనం కాదు, ఆక్రియల్ని మనలోనున్న క్రీస్తే చేస్తున్నట్లుగా ఉంటుంది.[9] దీన్నిబట్టి, క్రీస్తును కలిగిన మన శరీరం చేసే పనులు మనం చేసేవికావు, అవి వాస్తవంగా దేవుడు చేసేపనులు. "మా నీతి క్రియలన్నియు మురికి గుడ్డవలే నాయెను [దేవుని దృష్టిలో]" (యెషయా 64:6). ఇవి మన పనులు కానేరవు – ఇది దేవుని పని అయి ఉండాలి. అయితే దేవుని వాక్యం కూడా అయిన పరిశుద్ధాత్మ దేవునితో మనం సహకరించాలి. "నేను మీతో చెప్పియున్న మాటలు ఆత్మయు, జీవమునై యున్నవి" (యోహాను 6:63) అని యేసుప్రభువు చెప్పాడు. ఇది మన పనే అయితే, క్రీస్తు తన తీర్పు సమయంలో "– నేను మిమ్మును ఎన్నడును ఎరుగను; అక్రమములు చేయువారలారా, నా యొద్దనుండి పొండి" (మత్తయి 7:23) అని అంటాడు.

"ఒకడు నీటిమూలంగాను ఆత్మమూలంగాను జన్మించాలని" (యోహాను 3:5) యేసు ప్రభువు చెప్పాడు. పరిశుద్ధాత్మ ద్వారా క్రీస్తు తండ్రితో మన ఆత్మల్లో ప్రవేశించినపుడు మనలో ఉన్న ప్రతి చెడు ఆలోచనతో పాటు, శరీరసంబంధమైన, మానసిక సంబంధమైన, ఇహలోకసంబంధమైన మోహములన్నీ అణచివేయబడతాయి.[10] మనం ప్రతిరోజు పరిశుద్ధాత్మ దేవుని క్రమశిక్షణకు లోబడితే, వీటన్నిటిని ఆయన అనునిత్యం అణచివేస్తూ ఉంటారు.[11] పరిపూర్ణతకు ఇదొక్కటే మార్గం. ఈ రీతిగా దేవుని దృష్టిలో మనం పరిపూర్ణులమవుతాం.[12] పరిపూర్ణత అంటే "క్రీస్తు యేసు నందు జీవమునిచ్చు ఆత్మ యొక్కనియమము" (రోమా 8:2) ప్రకారము ఆత్మలో ఎల్లప్పుడు నడవటం. 'ఎవరూ పరిపూర్ణులు కారు' అని చెప్పేవాళ్ళందరు దేవుని ఆత్మయు, శక్తియునైన దేవుని వాక్యాన్ని అంగీకరించనివారు. వాళ్ళింకా పరిశుద్ధాత్మ ప్రభువు యొక్క క్రమశిక్షణ లోకి రాలేదు. కాబట్టి వాళ్ళింకా "పాపమరణముల నియమము" (రోమా 8:2) ప్రకారమే నడుస్తున్నారు.

దేవుని వాక్యానికి (దేవునికి) విలువనివ్వాలి కానీ,[13] మన ఆలోచనలకు, అభిప్రాయాలకు కాదని గ్రహించేంతవరకు తన సజీవ వాక్యంలో వాగ్ధానం చేసినట్లు ప్రతివిధమైన క్రమశిక్షణా కార్యంతో దేవుడు ఈ భూమిని దర్శిస్తూనే ఉంటాడు.[14] ఈ క్రమశిక్షణే ప్రస్తుతం వివిధ రకాల తెగుళ్ళ ద్వారా భూమి మీదకు వస్తుంది.[15]

**భూకంపాలు** అవిధేయులైన వారి పైకి,[16] పరిశుద్ధాత్మయు, జీవమును (నిత్యజీవమును) అయిన దేవుని వాక్యం[17] ప్రకారం నడవడం విసర్జించిన వారిమీదకి దేవుడు పంపే వివిధ రకాల తెగుళ్ళలో ఒకరకమైనవని చాలా బైబిలు వచనాలు చెప్తున్నాయి. వాళ్ళు శిక్షింపబడినవారు, కానీ "కాబట్టి ఇపుడు క్రీస్తుయేసు

**4** ఆది. 6:1–2, 5–8, 13–17, 7:10–12, 19:12–13, 24–26; నిర్గమ అద్యా 7–11, 12:29–30; సంఖ్యా 11:1–6, 18–20, 31–34, 12:1–10, 14:2–4, 10–12, 27–37, 16:1–35, 41–50, 25:1–9; ద్వితీ 11:26–28; 2 సమూ 24:10–25; కీర్తన 78:10–11, 17–37, 42–51, 105:24–38; యెషయా 28:17; యోవేలు 2:1–11; ఆమోసు 4:6–13 **5** లేవీ 26:14–42; యెషయా 13:3–13, 24:20–21, 34:1–2; యెహెజ్కేలు 38:19–23; యోవేలు 2:30–31; లూకా 21:25–26; అ. కా. 2:19–20 **6** యిర్మీయా 17:5, 9–10; జెకర్యా 13:9; మత్తయ 18:3; రోమా 8:16–17, 29, 12:1; హెబ్రీ 12:5–11; యాకోబు 1:12; ప్రకటన 3:18–21 **7** యెహెజ్కేలు 36:27; యోహాను 14:15–20, 23, 26, 15:5–7, 17:20–23, 26; అ. కా 5:32; రోమా 8:1, 10–11, 37; 1 కొరింథి 3:16–17, 6:19–20; 2 కొరింథి 5:17–21, 6:16–18; ఫిలిప్పీ 2:12–13; కొలొస్స 2:9–15; హెబ్రీ 5:8–9, 8:10; 1యోహాను 5:20; ప్రకటన 3:20 **8** మత్తయి 16:24; రోమా 6:2–14, 7:4–6, 8:10–11, 12:1–2, 9; 1కొరింథి 1:17–18, 15:22; 2కొరింథి 4:8–12; గలతీ 2:20, 5:24, 6:14, 16–17; ఎఫెసీ 2:1–6; ఫిలిప్పీ 3:10–11; కొలొస్స 2:10–15, 3:1–3; హెబ్రీ 4:1, 9–11, 1 పేతురు 2:22, 24 **9** 1 కొరింథి 15:10 **10** జెకర్యా 4:6; రోమా 6:6–18, 8:13; 1 కొరింథి 5:7, 9:27; గలతీ 2:20, 5:24; 1 థెస్స 3:8, 12–13; హెబ్రీ 4:12 **11** మత్తయి 24:13, మార్కు 4:8; యోహాను 8:31–32, 15:4–10; అ. కా. 14:22; రోమా 2:6–7, 8:31–39; ఎపెసీ 4:14–16, 6:13–18; కొలస్స 1:10, 23; 1 పేతురు 2:2; 1 యోహాను 2:15–17 **12** 1 రాజులు 8:61; కీర్తన 119:1–3; 2 కొరింథి 7:1; ఎఫెస్సి 4:11–13; ఫిలిప్పీ 3:12–15; కొలస్స 1:21–22, 3:9–14; 2 తిమోతి 3:15–17; తీతు 2:12; యాకోబు 1:4, 2 పేతురు 3:13–14

**13** ద్వితీ 4:2; కీర్తన 1:1–3; యెషయా 34:16; యోహాను 1:1–4; గలతీ 3:10; ఎఫెసీ 6:13–18; 2 తిమోతి 3:15–17; హెబ్రీ 4:12–13; యాకోబు 1:21–25; ప్రకటన 22:7, 14–15, 18–19 **14** లేవీ 26:15–25; ద్వితీ 28:58–61; ప్రకటన 11:6, 15:1, 6–8, అధ్యా 16 **15** మత్తయి 24:7–8, 21; లూకా 21:11, 25–28, 31; "ఆగ్నేయాసియాలో వచ్చిన పెద్ద భూకంపం ప్రకంపనాలు, సునామీలను కల్గించింది", న్యూయార్క్ టైమ్స్, డిసెంబర్ 26, 2004; "ఇతియోపియా, ఎరిత్రియాల్లో 15 మిలియన్ల ప్రజలను కరువు పీడించబోతుంది", www.wsws.org; "ఇతియోపియాలో యుద్ధం, కరువు, మహిళలవలస", బీటి మేరియం బెర్హాహు, మైకేల్ ఫైట్, బ్రౌన్ యూనివర్సిటి; "ఇండొనీషియా సమీపాన సముద్ర గర్భాన్ని కదిలించివేసిన శక్తివంతమైన భూకంపం", సౌమిని సేన్ గుప్తా, మార్చి 28, 2005; "ఆఫ్రికా ప్రజల మిడతల తెగుళ్ళ పోరాటం", బ్రయాన్ హేండ్‌పెర్క్, నేషనల్ జియోగ్రాఫిక్ చానల్, జనవరి 7, 2005; "వాతావరణ మార్పు రోగాల వ్యాప్తికి దోహద పడుతుందా?", రిక్ స్మిత్, ఇంటర్నేషనల్ హెరాల్డ్ ట్రిబ్యూన్, సెప్టెంబరు 2002; "సర్వసాధారణ మౌతున్న ప్రమాదకరమైన క్రిమి", రొబ్ స్టైన్, వాషింగ్టన్ పోస్ట్, ఏప్రిల్ 7, 2005, పే. A-11 **16** 2 సమూ 22:8; యోబు 9:4–6; కీర్తన 68:7–8, 77:16, 18; యెషయా 2:17–22, 13:13, 23:11, 24:17–21, 29:6; యెహెజ్కేలు 38:19–20, 23, నహూము 1:5–6; హగ్గయి 2:6–7, 21–22; మత్తయి 24:7; హెబ్రీ 12:25–26; ప్రకటన 6:12–14, 8:3–6 **17** ద్వితీ 8:3; యోహాను 5:24, 6:63, 68; 1 యోహాను 1:1

## సాల్మన్ దీవులు

ప్రియమైన పాస్టర్ టోనీ,

త్వరలో రానైయున్న రాజును, మనప్రభువును, రక్షకుడునైన యేసు క్రీస్తు ప్రశస్తమైన నామము నందు వందనాలు. క్రీస్తుకొరకు అనేకమైన దేశాలకు చేరుతున్న మీ అభిషిక్తమైన సేవను బట్టి దేవునికి కృతజ్ఞతావందనాలు చెల్లించుకొనుచున్నాను. మీరు ఈ ఆఖరు దినాలలో ఎన్నోకోల్పోబడిన ఆత్మల్ని రక్షణ లోకి నడిపిస్తూ, దేవుని రాజ్యంలోకి వారిని మరల్చుతున్నారు. మీరు అద్భుతంగా సేవిస్తున్న మన ప్రభువును, రక్షకుడునైన యేసు క్రీస్తుకు స్తోత్రములు. "రక్షణకు ఐదుమెట్లు", "కోడ్", "నీమనస్సును కాపాడుకొనే రహస్యం", "ఆత్మీయ సంభాషణ", అనే మీ ప్రపంచ వార్తాపత్రికలను పొందడం మాకు ఆశీర్వాదం. నా చిన్న కుమార్తెకు ఎవరో వాటిని ఇచ్చారు. వాటి ద్వారా నేను నిజంగా ఆశీర్వదించబడ్డాను. బ్రదర్ టోనీ, దయచేసి నన్ను మీ మెయిల్ జాబితాలో చేర్చండి. మీరు వ్రాసిన 'మెస్సయ్య' అనే పుస్తకాన్ని, ఐదు బైబిళ్ళను, అందులో ఒక పెద్ద ప్రింటు బైబిలును (కింగ్ జేమ్స్ ఇంగ్లీషు) కూడ దయచేసి పంపగలరు. దేవుడు మీ ఆశీర్వాదాన్ని ఇంకా కొనసాగిస్తూ, పెంచుతూ అభిషేకించును గాక!

క్రీస్తుసేవలో మీ,

యం. ఓ. మలాయిటా రాష్ట్రం, సాల్మన్ దీవులు

## పాకిస్తాన్

ప్రియమైన పాస్టరు గారు,

మనప్రభువైన యేసు నామంలో మీకు ప్రేమ శాంతి కలుగును గాక! మీరు ఆరోగ్యవంతులుగా ఈ ఉత్తరం అందుకుంటారని తలుస్తాను.

నేను మొదటి సారి మీకు ఈ ఉత్తరం వ్రాస్తున్నాను. నాస్నేహితుడొకడు మీ వెబ్ సైటును నాకు పరిచయం చేశాడు. నేను మీ వెబ్ సైటు మొత్తం చూశాను. మీరు ఈ తాత్కాలిక ప్రపంచంలో యేసు గొర్రెపిల్లలను రక్షించడానికి అద్భుతమైన సేవ చేస్తున్నారు.

నా గురించి కొద్దిగా చెప్పనివ్వండి. నేను ఇంతకు మునుపు క్యాథలిక్కును. మీ సాక్ష్యాన్ని, మీ సేవను గురించి చదివిన తర్వాత నేను రక్షింపబడాలనుకున్నాను. మీ సాక్ష్యం నాకు బాగ నచ్చింది. నేనుండే ప్రాంతం బాగా వెనుకబడిన ప్రాంతం. ఇక్కడ మాకు చర్చిగాని, ప్రార్ధన చేసుకునేందుకు ఒక భవనం గాని లేవు. ఇక్కడ మాలో చాలామంది క్యాథలిక్కులేకాక, ముస్లిమ్లను కూడ రక్షణలోకి నడిపించాలని ఉన్నాము.

మీనుండి ప్రతి సహాయం మాకు అవసరం. ప్రస్తుతం పిల్లలకు, స్త్రీలకు బైబిలు బోధించే సేవను మొదలు పెట్టాము. మన పరలోక ప్రభువైన యేసు చిత్తాన్ని జరిగించుటలో మీ సహాయం మాకెంతో అవసరం.

యస్. కె. పంజాబ్, పాకిస్తాన్



అలామో మినిస్ట్రీస్ ఆన్‌లైన్

www.alamoministries.com

## నైజీరియా

ప్రియమైన అయ్యా,

త్వరలో రాబోవు మన రాజును, మన ప్రభువునైన యేసు క్రీస్తు నామమునందు మీకు క్రైస్తవ వందనములు.

మీ దగ్గరనుండి బైబిలు, తదితర సాహిత్యం మాకు అందినప్పుడు మేమెంతో సంతోషించాము. నాజీవితం నిజంగామారిపోయింది. మీరు పంపిన సాహిత్యాన్ని చదివిన తర్వాత ఇక్కడ ప్రజల జీవితాలు రూపాంతరం చెందాయి. అయ్యా, మీ సేవను దేవుడు బహుగా ఆశీర్వదించి, మిమ్ములను హెచ్చించును గాక! నేను నివసించే ఈ ప్రదేశంలో డబ్భైఅయిదు శాతం ముస్లిమ్లు ఉన్నారు. అయితే, నావ్యక్తిగత సేవలో నేను దేవుని వాక్యాన్ని వీరికి అందించగలుగుతున్నాను. నాతోడి ఉద్యోగస్తులలో కొంతమంది ముస్లిమ్ల జీవితాలు కూడ మీరు పంపిన సాహిత్యం ద్వారా మారాయి. ఇక్కడ కొన్ని బైబిళ్ళ అవసరత చాల ఉంది. సువార్త ప్రకటించటానికి సహాయపడే క్రొత్తనిబంధన గ్రంథాలు, రక్షణకు సంబంధించిన సాహిత్యం కూడ చాల అవసరం. గత మూడు నెలలో మీరు పంపిన సాహిత్యంతో నేను కొన్ని ప్రదేశాలకు చేరగలిగినందుకు దేవునికి కృతజ్ఞతాభివందనాలు. కానీ ఇది చాలదు. నేను అడిగినవి మీదగ్గరనుండి అందుకోగలనని ఆశిస్తూ ప్రార్థన చేస్తున్నాను.

ప్రభువు సేవలో మీ,

ఆర్. యం. నైజరు రాష్ట్రం, నైజీరియా

నందున్న వారికి [శరీరమునను సరించక, (పరిశుద్ధ) ఆత్మననుసరించి నడచుకొను వారికి] ఏశిక్షావిధియు లేదు" (రోమా 8:1, 4). ఇంతకు ముందు చెప్పినట్లు, దేవుని ఆత్మ యందు ప్రతి రోజు నడిచేవారు, దేవుని దృష్టిలో పరిపూర్ణులు. పరిపూర్ణులగుటకు జనులు ఆత్మ ప్రకారం నడవటం తెలుసుకోవాలి. తెగుళ్ళతో శిక్షావిధి పొందకుండునట్లు వాళ్ళు "క్రీస్తు యేసునందు జీవమునిచ్చు ఆత్మ నియమం" ప్రకారం పరిశుద్ధాత్మ ప్రభువునందు నడుచుకోవాలి (రోమా 8:2).

అవిధేయులైన జనులు పశ్చాత్తాపం పొందునట్లువారిని శిక్షించడానికి, అలా పశ్చాత్తాపపడని వారిని నశింపచేయటానికి దేవుడు తెగుళ్ళను పంపుతారనే సత్యాన్ని కీర్తనలు 18:7 తో సహా బైబిలులో లెక్కలేనన్ని వాక్యాలు చెబుతున్నాయి.[18] "అప్పుడు భూమి వణికి కంపించింది; దేవునికి అత్యాగ్రహం కలిగినందున పర్వతముల పునాదులు సైతం కదలి పోయాయి". మనుష్యులను సృష్టించినందుకు దేవుడు సంతాపం నొందాడు (ఆది 6:7). కాబట్టి వారిలో ఎనిమిది మందిని మినహా మిగిలిన వారిని ముంచివేయడానికి దేవుడు ఒక మహా ప్రళయాన్ని సృష్టించాడు.[19] యోబు భక్తుడు చెప్పినట్లు "దేవుడు అధిక బలసంపన్నుడు, ఆయనతో పోరాడ తెగించిహాని నొందనివాడెవడు?... భూమిని దాని స్థలములోనుండి కదిలించువాడు ఆయనే, దాని స్తంభములు అదరచేయువాడు ఆయనే" (యోబు 9:4, 6). "ఉరుములతోను **భూకంపము**లతోను మహాశబ్దముతోను సుడిగాలి తుఫానులతోను దహించు అగ్నిజ్వాలలతోను సైన్యముల కధిపతియగు యెహోవాదాని శిక్షించును" (యెషయా 29:6) అని యెషయా పాపులతో చెప్పున్నాడు.

అమెరికా సంయుక్త రాష్ట్రాలు, జపాను, ఇండొనేషియా, ఇండియా, ఆఫ్రికా, మొదలైన అన్ని ఇతరఖండాల్లో వేలాది నగరాలకు భూకంపాలు, సునామీలు, వరదలు, గాలివానలు, వ్యాధులు లాంటి తెగుళ్ళు దేవుడు పంపాడు. తాను ధ్వంసం చేసిన వాటి కంటే ఎక్కువ నగరాల్ని ధ్వంసం చేయడం దేవుని ప్రణాళిక. అందుకే ఆయన ప్రపంచం మొత్తాన్ని వణికింప చేస్తానని అన్నాడు. "భూమి మత్తుని వలే కేవలము తూలుచున్నది. పాకవలె అటు ఇటు ఊగుచున్నది. దాని అపరాధం దాని మీద భారంగా ఉన్నది. అది పడి ఇకను లేవదు" (యెషయా 24:20). "యెహోవా భూమిని గజగజ వణికింప లేచునప్పుడు ఆయన భీకర సన్నిధినుండియు ఆయన ప్రభావమహత్మ్యము నుండియు మనుష్యులు కొండల గుహలలో దూరుదురు నేల బొరియలలో దూరుదురు" (యెషయా 2:19).

యేసు ప్రభువు ఒక జన సమూహంతో ఇలా అన్నాడు: "ఈ గలిలయులు అట్టి హింసలు పొందినందునవారు గలిలయులందరికంటే పాపులని మీరు తలంచుచున్నారా? [పొంతి పిలాతు హత్య చేసిన ప్రజలను గూర్చి యేసు ఇక్కడ మాట్లాడుతున్నాడు.] కారని మీతో చెప్పుచున్నాను; మీరు మారుమనస్సు పొందని యెడల మీరందరును అలాగే నశింతురు. మరియు సిలోయము లోని గోపురము పడి చచ్చిన ఆ పదునెనిమిది మంది, యెరూషలేములో కాపురమున్న వారందరి కంటే అపరాధులని తలంచుచున్నారా? కారని మీతోచెప్పుచున్నాను. మీరు మారుమనస్సు పొందని యెడల మీరందరును అలాగే నశింతురు" (లూకా13:2–5, ఆదిమ గ్రీకు భాష నుండి బాషాంతరము చేయబడింది).

ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న **భూకంపాలు** యుగసమాప్తమునకు వచ్చే సూచనలలో ఒకటని యేసు ప్రభువు ప్రవచించారు.[20] మనమీ మధ్యకాలంలో చూసిన భూకంపాలకంటే చాల గొప్పది ఒకటి వస్తుందని కొట్లాది జనులు ఎదురు చూస్తున్నారు. దీన్నే ప్రచార సాధనాలు (మీడియా) "పెద్దదొకటి" అంటున్నాయి. దీన్నే దేవుని ప్రజలు "ప్రపంచకంపం" అంటున్నారు. ఇది భూగోళాన్ని దాని కక్ష్య నుండి తప్పిస్తుందట![21] నీ సృష్టికర్తను కలవడానికి నీవు సిద్ధంగా ఉన్నావా?[22] నీవు రక్షింప బడ్డావా?[23] దేవుని ఆత్మ నీలో ఉండి నీద్వారా పని చేస్తున్నాడా?[24] అలా లేకపోతే, వెంటనే నీవు దేవునితో సమాధాన పడాలి. ఎందుకంటే ఇది ఇప్పటికే నీవనుకున్న దాని కన్న ఆలస్యమైంది.

ఏక ప్రపంచ ప్రభుత్వం, తప్పుడు మతాలు, ప్రచారసాధనాలు (మీడియా), మరియు చాలమంది ప్రజలు దేవుని పట్ల అవిధేయత, అగౌరవముంచటం చేత రక్షకుడైన మన ప్రభువు చేస్తానని చెప్పిన వాటితో పోల్చి చూస్తే, ఈ మధ్య కాలంలో వచ్చిన సునామీలు, తెగుళ్ళు, కరువులు, వరదలు, భూకంపాలు సముద్రంలో నీటి బిందువు వంటివి.[25] దేవుడు వారిని శిక్షిస్తాడని వాళ్ళు అనుకోరు. ఈ ఏక ప్రపంచ ప్రభుత్వం, తప్పుడు మతాలు, ప్రచారసాధనాలు (మీడియా) లాటి వన్నీ దేవుడి కన్నా శక్తివంతమైనవని ప్రజల పిచ్చి ఆలోచన. ఒక భూకంపమో, ఒక సునామీయో, ఎయిడ్సో, గుండెపోటో, కేన్సరో, లుకేమియానో, వరదో, కరువో, ఏదైనా వ్యాధి వాళ్ళకు వచ్చేవరకు వాళ్ళు అటువంటి తప్పుడు నమ్మకాలతో జీవిస్తుంటారు.[26]

దేవుడు ఈ భూమిని భయంకరంగా వణికించినప్పుడు ఈ భూమి మీదకి (త్వరలో రాబోతున్న) మొదటి ఏడు గొప్ప తెగుళ్ళను, తర్వాత

(తరువాయి భాగం 4వ పేజీలో)

**18** ద్వితీ 8:2–6; యోబు 5:17–19; కీర్తన 119:67, 75–76; సామెత 3:11–13; యెషయా 13:3, 5–11, 13, 24:20–23, 34:1–4; నహూము 1:2, 5–6; మత్తయి 24:7–8, 21; 1 కొరింథీ 11:32; 2 కొరింథీ 4:15–18; హెబ్రీ 12:5–13; 2పేతురు 3:10–12; ప్రకటన 3:14–22, 15:1, 6–8 **19** ఆది 6:17, 7:6–7, 10–24; హెబ్రీ 11:7; 1పేతురు 3:20; 2 పేతురు 2:5

**20** యెషయా 2:17–21, 13:6–13, 24:17–21; యెహెజ్కేలు 38:16, 18–20, హగ్గయి. 2:6–7; మత్తయి 24:7; మార్కు 13:8, లూకా 21:11; హెబ్రీ 12:25–26; ప్రకటన 6:12–14, 8:3–6 **21** 2 సమూ 22:8; కీర్తన 18:7; యెషయా 24:18–20 **22** కీర్తన 50:3–6; ప్రసంగి 12:13–14; దానియేలు 7:9–10; మత్తయి 12:36–37, అధ్యా. 25; మార్కు 4:22; రోమా 2:5–16; 2థెస్స 1:7–10; 2తిమోతి 4:1, 8; హెబ్రీ. 9:27–28, 10:26–31; 1 పేతురు 1:17, 4:7; 2 పేతురు 3:7–14; యూదా 5–6, 14–15; ప్రకటన 1:7, 6:15–17, 11:18, 20:11–15 **23** యెహెజ్కేలు 36:25–27; మత్తయి 18:3; యోహాను 3:3–8, 5:24; అ. కా. 26:18; రోమా 6:3–13, 7:6, 15–25; 2 కొరింథీ 5:17; ఎఫెసి 2:1–16, 4:22–24, 5:14; కొలస్స 2:11–13 **24** యెహెజ్కేలు 36:27; యోహాను 14:15–20, 23, 26, 15:4–5, 7–8, 26–27, 16:7–14, 17:21–23, 26; రోమా 8:1, 10–11, 26–28; 1 కొరింథీ 3:9, 16–17, 6:19–20, 15:10, 2 కొరింథీ 6:16–18; గలతీ. 2:20; ఎఫెసీ 3:16–21; ఫిలిప్పీ 2:12–13; కొలస్స 1:27–29; 2 తిమోతి 1:14; 1 యోహాను 2:20, 27, 3:24, 4:4, 5:12; ప్రకటన 3:19–21 **25** కీర్తన 7:11–16, 11:5–6; ప్రకటన 6:1–4, 8, 12–17, 8:5–12 అధ్యా 9, 11:19, 14:18–20, 15:6–8, అధ్యా 16 **26** లేవీ 26:14–39; ద్వితీ 28:15–67; మత్తయి 24:7–8, 21; ప్రకటన 6:12–17, 8:5–13, 15:1, 6–8, 16:2–11, 17–21

## జార్జియా

ప్రియమైన పాస్టర్ అలామో,

మీరు బైబిల్ను వివరించినట్లు ఇంతకు ముందెవరూ వివరించలేదు. మీ బోధన పరిశుద్ధాత్మ నాకు బోధించిన బోధలాగా ఉంది. రోమాపత్రిక 13 వ అధ్యాయం చెప్పున్నట్లు "అధికారులకు లోబడాలి" అంటే దేవుడు సంఘంపై ఉంచిన అధికారులకు అని ప్రజలకెందుకు అర్థం కాదు? కొంతమంది ప్రచారకులు బైబిలును తప్పుగా వివరిస్తూ, మనం సాతానుచే పరిపాలించబడుతున్న ఈ లోకపు అధికారులకు లోబడాలని చెప్తూ ఉంటారు. సాతాను ఏదెను తోటలో దేవుని వాక్యాన్ని ఎదిరించినట్లే, ఈ రోజున కూడ వాడి ప్రచారం పెద్ద ఎత్తున ఉంది. దేవుడు తన వాక్యం ద్వారా ఇచ్చిన సత్యాన్ని చెపుతున్నందుకు మీకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను. సాతాను అబద్ధాలనుండి ఈ భూమి మీద ప్రజలు విడుదల పొందాలని నాప్రార్థన. "ఈ లోకమునైనను లోకములో ఉన్నవాటినైనను ప్రేమింపకుడి. ఎవడైనను లోకమును ప్రేమించినయెడల తండ్రి ప్రేమ వానిలో నుండదు. లోకంలో ఉన్నదంతయు, అనగా శరీరాశయు నేత్రాశయు జీవపుడంబమును తండ్రివలన పుట్టినవి కావు; అవి లోకసంబంధమైనవే." అని యోహాను వ్రాసిన మొదటి పత్రిక 2:15–16 చెబుతుంది. యెహెజ్కేలు 28 అధ్యాయంలో తూరు అధిపతి వలే సాతాను ప్రతినిధిగా అమెరికా తయారయింది. మత్తయి సువార్త 6 వ అధ్యాయం లో యేసు తన శిష్యులకు బోధించిన మాటలు నాచెవుల్లో మారుమ్రోగుతున్నాయి. "మమ్మును శోధనలోకి తేక దుష్టునినుండి (లేక కీడునుండి) మమ్మును తప్పించుము. రాజ్యం, బలం, మహిమయు నీపైయున్నవి. ఆమెన్" దేవుని కృపతో, యేసు బలితో నేను దుష్టుని నుండి విడుదల చేయబడ్డాను. నార్త్ కేరలీనాలోని నాకుటుంబ సభ్యులకు, స్నేహితులకు పంపడానికి నాకు కొన్ని వార్తాపత్రికలు కావాలి. వీటిని ప్రత్యేకంగా "మరో పెర్ల్ హార్బరు", "అమెరికా ప్రతినిధులుగా ఎంచబడుతున్న దుష్ట ఏకప్రపంచ ప్రతినిధులు"ను పంపాల్సిన అవసరం ఉంది.

మీ అందర్నీ దేవుడు దీవించునుగాక!

డబ్ల్యు. కె. బ్రూన్స్విక్, జార్జియా

# మెక్సికో

*(అసలైతే ఇది స్పానిష్ లో వ్రాయబడింది)*

బ్రదరు టోనీ అలామో,

మీరు సాహిత్యాన్ని పంపినందుకు కృతజ్ఞతలు. సహోదరుడా, నేను మెక్సికో లోని చివ్వావా, కాటెమొక్ ప్రదేశాల్లో పని చేస్తున్నాను. మీ సాహిత్యాన్ని ఈ ప్రదేశాల్లో పంచిపెడుతున్నాను. మీ సాహిత్యం వల్ల ఎన్నో ఆత్మలు రక్షింపబడుతున్నాయి. మరికొంత సాహిత్యాన్ని పంపి మాకొరకు ప్రార్ధన చేయమని అడుగుతున్నాను. మీరు చేస్తున్న ప్రభువు యొక్క సేవను మేము ప్రకటించుటకు రోజుకు 24 గంటలు మీ ప్రార్ధన మాకు అవసరం. ఒక్క క్రీస్తునందు మాత్రమే రక్షణ, నిత్యజీవం కలవు.

మీకు కలిగిన వాటికన్నా మరి ఎక్కువ దేవుడు మీకు అనుగ్రహించునుగాక! అన్నిటిని మించి, మీకు, మీ భార్యాపిల్లలకు ఆరోగ్యం దేవుడు అనుగ్రహించును గాక. "నీతిమంతులు ఇచ్చు ఫలం జీవవృక్షం. జ్ఞానముగలవారు ఇతరులను రక్షించుదురు (రక్షణలోకి నడిపిస్తారు)" (సామెతలు 11:30).

బ్రదర్ జె. ఎ. క్యు. చివ్వావా, మెక్సికో



చివ్వావా, మెక్సికో లోని పర్రాల్ పట్టణంలో టోనీ అలామో క్రైస్తవ పరిచర్యలకు చెందిన అసోసియేట్ మినిస్టర్ జె. ఎ. క్యు. ఆత్మలను రక్షణలోకి నడిపించడానికి సాయపడే సాహిత్యాన్ని పంచుతున్నారు.

# భూకంపం

(3వ పేజీ తరువాయి)

వెంటనే చివరి ఏడు గొప్ప తెగుళ్ళను రప్పించినపుడు ఈ ఏక ప్రపంచ ప్రభుత్వం, తప్పుడు మతాలు, ప్రచార సాధనాలు (మీడియా), మరియు దేవుని తిరస్కరించిన ప్రజలు ఏమి చేయగలరు?[27] వారు మారు మనస్సు పొందునిమిత్తం ఈ దుర్మార్గమైన ప్రపంచం మీదకి హెచ్చరికగా పంపుతానని దేవుడు వాగ్దానం చేసిన తెగుళ్ళలో చాల వరకు వచ్చాయి.[28] ఇంకా రావలసినవి చాల వున్నాయి. నీవు ఇప్పటివరకు చూసిన తెగుళ్ళు చాలా తక్కువ.[29] దేవుడు "ప్రపంచకంపాన్ని" పంపుతాడని నమ్మలేని పెర్రివాళ్ళుగా ప్రజలు ఎందుకు అవుతారు?

సంవత్సరంలో ప్రతిరోజు వేలకొలది భూకంపాలు వస్తూంటాయి. ఈ రోజుల్లో దేవుని పట్ల అవిధేయత, అగౌరవం, దేవుని వాక్యంలో విశ్వాసముంచని వాళ్ళలో నేను కూడా ఒకణ్ణైతే,[30] ఈ ప్రపంచానికి (త్వరలో) రాబోయే[31] విధ్వంసాన్ని, నేరారోపణలను గూర్చి నన్ను హెచ్చరించలేదని, దేవుని నిందించే ఆలోచనే నాకు రాదు.[32] ఈ యుగపు రక్షింపబడని దుర్మార్గపు పాపులకు దేవుని ప్రియకుమారుడైన యేసు క్రీస్తును (దేవుని వాక్యాన్ని)[32అ] విసర్జించిన వారికి, జీవాన్నిచ్చే దేవుని నిబంధనలను పాటించక, హిందూమతము, షింటో మతము, మొహమ్మదీయ మతము, బౌద్ధమతము, సాతానుమతము, క్యాథలిక్కుమతము, యూదామతము (మన ప్రభువును, రక్షకుడును, మెస్సయ్య యైన యేసు క్రీస్తును విసర్జించినందున యూదామతము తప్పుడు మతము) వంటి ఇతర తప్పుడు మతాలను ఆరాధించే వారికి,[33] త్వరలోనే నాశనమవ్వబోయే పాప సంబంధమైన లోకాశలను[34] పట్టుకోవాలని పరిగెత్తే వారికి నిరీక్షణ ఎక్కడనుండి వస్తుంది?

ఈ ప్రపంచ ప్రజలు పాపాన్ని ప్రేమిస్తున్నారు కాబట్టి, ఈ అంత్యక్రీస్తును, సాతాను శక్తిచే పరిపాలించబడుతున్న వాటికన్ ఏక ప్రపంచ ప్రభుత్వం, తప్పుడు మతాలు, ప్రచార సాధనాలను (మీడియా) దేవుడు అమెరికాకు, మిగిలిన ఖండాలకు ఆక్రమించడానికి రానిచ్చాడు.[34అ, 35, 36] అలాగే గతంలో తెగుళ్ళను కూడ పంపాడు, ఇంకా చాల పంప బోతున్నాడని బైబిలు చెబుతుంది. ఇంతకుముందు చెప్పినట్లు ఇది పరిశుద్ధాత్మ ప్రభువు యొక్క క్రమశిక్షణ.[37]

పాపులు వారి అవిధేయతను బట్టి, దేవుని యెడల, దేవుని వాక్యం యెడల, దేవుని ఆజ్ఞల యెడల, దేవుని ప్రజల యెడల హేయభావాన్నిబట్టి పశ్చాత్తాప పడాలనే ఉద్దేశ్యంతో దేవుడు పరిశుద్ధాత్మచేత ఈ భూమ్మీద ఎన్నో కష్ట పరిస్థితులను నెలకొల్పాడు.[38] ఈ ప్రపంచ ప్రజలు ఇలాగే మొండిగా తమ విగ్రహారాధనల్ని, మోసకరమైన మతాల్ని వదిలిపెట్టి పశ్చాత్తాపం నొందకపోతే, క్రీస్తు (దేవుని వాక్యం) ద్వారా దేవుడు ఏర్పరచిన నిబంధనల్ని ఒప్పుకొని అనుసరించకపోతే ఇంకా అతి కష్ట పరిస్థితుల్ని ఈ భూమి మీద సృష్టించడానికి దేవుని బలవంతపెట్టడమే అవుతుంది. వాళ్ళు సాతానుని ప్రేమించి క్రీస్తును విసర్జించడం కొనసాగిస్తుంటే, వాళ్ళకు విధ్వంసం కలిగే పరిస్థితులని దేవుడు తప్పక సృష్టిస్తాడు.[39] నువ్వు నీ పాపపూరితమైన, అవిధేయమైన మార్గాలను అలాగే కొనసాగిస్తుంటే దేవుడు ఇప్పటివరకు రానిచ్చిన కష్ట పరిస్థితులు నీకు కూడ సంభవిస్తాయి. నీవు క్రీస్తు దేహంలో భాగం అయ్యేట్లు నీ పాపాల్ని ఒప్పుకొని పశ్చాత్తాపపడేట్లు నిన్ను మేలుకొల్పాలనేది పరిశుద్ధాత్మప్రభువు యొక్క ఈ రకమైన క్రమశిక్షణకు ముఖ్యకారణం. ఇలా పశ్చాత్తాపపడి, సువార్తను నమ్మడానికి ఒప్పుకోకపోతే ఫలితంగా నీ ఆత్మకు నిత్య మరణం, క్షోభ గలిగి నరకం లోని అగ్నిగుండంలో పారవేయబడుతుంది.[40]

దేవుడు పంపే తెగుళ్ళమీద అంత్యక్రీస్తు ప్రభుత్వానికి ఎటువంటి శక్తి ఉండదు.[41] ఏదో చేస్తున్నట్లు నటించడం, ఊహాత్మకమైన బుద్ధిహీనమైన ప్రణాళికల్లో ఒకదాన్ని అమల్లో పెట్టడం మినహా వాళ్ళేమి చెయ్యగలరు? వాళ్ళందరినీ దేవుడు త్వరలోనే అంతం చేస్తాడు.[42] పాపాన్ని ప్రేమించే హృదయాలతో, పాపాన్ని ప్రేమించే మనసులతో, పాపాన్ని ప్రేమించే ఆత్మలతో ఉన్న పాపాన్ని ప్రేమించే జీవం గల పశ్చాత్తాపము నొందని వారిని కూడ దేవుడు పరిసమాప్తం చేస్తాడు.[43] యూదులను అణగ ద్రొక్కటానికి జనరల్ టైటస్,

(తరువాయి భాగం 6వ పేజీలో)

**27** ద్వితీ 32:39; 1 సమూ 2:10; దానియేలు 2:29–45, 7:9–11, 15–27; యోవేలు 2:30–31; మత్తయ 24:29–30; లూకా 21:25–33; 2 థెస్స 2:7–10; 2 పేతురు 3:10–12; ప్రకటన 8:6–13, అధ్యా 9, 11:13–19, 14:18–20, 15:1, 6–8, అధ్యా 16–18, 19:1–3, 17–21 **28** "21 వ శతబ్ధపు ఎయిడ్స్, మరియు ఇతర తెగుళ్ళు", fig.cox.Miami.edu; "ఎబోలా లాంటి వైరస్ మరణాలసంఖ్య పెరుగుట", బి.బి.సి.; "మరణకరమైన వైరస్‌లు: 21వ శతాబ్ధపు తెగుళ్ళు", జాన్ షెర్లీ, www.spark-online.com; "గత 2000 సంవత్సరాల్లో ప్రపంచవ్యాప్తంగా భూకంపాలవలన జరిగిన మరణాలు" రొజర్ బిల్హామ్, సైరస్, మరియు డిపార్ట్‌మెంట్ ఆఫ్ జియాలజి సైన్సెస్, యూనివర్సిటి ఆఫ్ కొలరాడో; "21వ శతాబ్ధంలో జీవమరణాలు: భవిష్యత్తులో రాబోయే తెగుళ్ళు", www.liceoantonelli.navara.it; "విషపూరితమైన క్రొత్త రకమైన ఎయిడ్స్", న్యూయార్క్ డైలీ న్యూస్, శనివారం పిబ్రవరి 12, 2005 **29** 2 పేతురు 3:10–12; యూదా 5–7; ప్రకటన 6:15–17, 16:1–11, 17–21, 20:15 **30** కీర్తన 96:13; యెశయా 13:6–11, 24:19–23; దానియేలు 7:9–10; యోవేలు 2:30–31; మత్తయి 13:24–30, 37–43, 47–50, 24:3, 7–15, 27, 29–39, 43–51, అధ్యా 25; లూకా 21:7–12, 16, 20, 22–36; రోమా 1:18–32, 2:5–13, 16; 2 థెస్స 1:7–9, 2:3–10; 2 తిమోతి 3:1–9, 13; యూదా 14–15; ప్రకటన 1:7 **31** దానియేలు 2:29–45; యోవేలు 2:30–31; అ. కా. 2:17–20; మత్తయి 24:3–14, 21–25, 32–39, 42–44; లూకా 21:25–33; 2 థెస్స 2:1–4; 2తిమోతి 3:1–5, 13; యాకోబు 5:8–9; 1 పేతురు 4:7; 2 పేతురు 3:3–9; 1 యోహాను 2:18–19; ప్రకటన 6:12–17, 11:18, 13:11–18, 17:1–18, 20:11–15 **32** యూదా 5–7, 11–15; ప్రకటన 2:20–23, 6:12–17, 11:18, 14:9–11, 15:1, 7, 16:1–11, 17–21, 21:8 **32అ** యెశయా 42:8–9, 45:1–7; యోహాను 1:1–2, 14; 1 తిమోతి 2:5; 1 యోహాను 5:7; ప్రకటన 19:13 **33** ఆది 22:18, 49:10; నిర్గమ 20:1–5, 23:13; ద్వితీ 4:35, 39, 32:16, 19–26; 1 రాజులు 18:21–39; కీర్తన 16:4, 22:6–20, అధ్యా 53, 115:4–8, 132:11; యెషయా 7:14–15, 11:1–5, 40:3, 42:8–9, 17, 45:1–7, 46:9–10; దానియేలు 9:24–25; మీకా 5:2; మలాకీ 3:1; మత్తయి 3:1–3, 7:13–15; యోహాను 10:1, 7, 9, 30, 37–38, 13:19, 14:6, 15:23–24; రోమా 1:22–23, 9:32–33; 1 తిమోతి 2:5

**34** యోబు 21:7–33; కీర్తన 49:6–20; సామెత 14:12; మత్తయి 10:37–39, 24:3–14, 21–25, 32–39; లూకా 12:16–21, 21:34–36; రోమా 1:18–32; గలతీ 6:8; ఫిలిప్పీ 3:18–19; యాకోబు 4:4; 2 పేతురు 3:10–12; 1 యోహాను 2:15–17; యూదా 4–19; ప్రకటన 21:8 **34అ** రోమా 1:18–32; 2 థెస్స 2:3–12; 2 పేతురు అధ్యా 2; ప్రకటన 2:20–23 **35** ప్రకటన 2:4–5, 12:9, 13:11–18, 18:23 **36** దానియేలు 7:7–11, 19–25; యోహాను 8:44; 2 కొరింథి 11:13–15; 2 థెస్స 2:3–12; ప్రకటన 12:9, 13:1–8, 11–14, 16:13–14, 17–19, అధ్యా 17, 19:19–21, 20:8–10 **37** ప్రకటన 9:17–21, 16:8–11, 17–21 **38** ద్వితీ 8:2–6; యోబు 5:17–19, 23:10; కీర్తన 34:18–19, 94:12, 119:67, 75–76; సామెత 3:11–13; ప్రసంగి 7:3; రోమా 2:4, 5:3–5, 8:16–18, 28–32, 35–39; 1 కొరింథి 11:32; 2 కొరింథి 4:15–18; హెబ్రీ 12:5–13; ప్రకటన 3:14–19 **39** 2 రాజులు 17:13–20; 1 దిన 28:9; కీర్తన 50:22; హెూషేయ 4:6–9; మత్తయి 21:44; లూకా 19:27; యోహాను 3:18, 36; రోమా 2:5; 2 థెస్స 1:7–9; హెబ్రీ 6:4–8 **40** కీర్తన 9:17; మత్తయి 3:12, 13:41–42, 49–50, 25:30, 41, 46; 2 పేతురు 2:4–6, 9–12; యూదా 6–7; ప్రకటన 14:9–11, 20:15, 21:8 **41** యోబు 9:12; ప్రకటన 8:7–12, 9:1, 15, 11:15–19, 16:2–4, 8–11, 17–21, 18:8–21, 19:1–3 **42** దానియేలు 2:31–36, 40–45, 7:7–11, 17–27; 2 థెస్స 2:3–10; ప్రకటన 2:20–23, 14:8–11, 16:1–2, 10, 13–20, ఛ్. 17, 18:1–10, 15–19, 24, 19:1–3, 17–21, 20:4, 7–10 **43** కీర్తన 9:17; సామెత 1:22–33; యెహెజ్కేలు 24:13–14; మత్తయి 3:12, 7:13; లూకా 13:1–5; రోమా 1:18–32, 2:4–9, 11, 6:19–23; హెబ్రీ 6:8, 10:26–29; 2 పేతురు 2:1–14; ప్రకటన 2:16, 20–23, 3:3, 9:15–21, 16:8–11, 21:8

# మలావీ

ప్రియమైన వరల్డ్ పాస్టర్ టోనీ అలామో,

యేసు నామంలో గౌరవమర్యాదలతో మీకు, చర్చిలో మిగిలిన సోదరసోదరీమణులకు వందనాలు తెలుపుచున్నాను. ఆత్మల్ని రక్షణలోకి నడిపించటానికి మీరు పూనుకొనిన పనిని పూర్తిచేయుటకు దేవుడు మీకు దీర్ఘాయుష్షును దయచేయును గాక! నేను ఆత్మలను రక్షణలోకి నడిపించేవాడినవుతానని కలలోకూడ అనుకోలేదు. అయితే, మీరు పంపిన సాహిత్యం ద్వారా, మీద్వారా నేను మూడు జిల్లాల్లో ఆత్మలను రక్షణలోకి నడిపించేవాడిగా మారాను. దేవుని కృపతో మరికొన్ని బైబిళ్ళను, సాహిత్యాన్ని పంపవలసిందిగాకోరుతున్నాను. టోనీ అలామో క్రైస్తవ సంఘం యొక్క చరిత్ర ను కూడ పంపగలరు. కరువులో నాకుటుంబానికి, సువార్త ప్రకటనకైన నాప్రయాణానికి మీరు అందించిన ఆర్ధిక సహాయానికి, మీరు పంపిన బైబిళ్ళకు, సాహిత్యానికి కృతజ్ఞతాభివందనాలు. మీరు పంపినవన్నీ జాగ్రత్తగా నాకు చేరుతున్నాయి. మరికొన్ని కావాలి కాబట్టి, మీకు అందుబాటులో వున్న వాటన్నిటిని పంపుతూ ఉండగలరు.

యేసుక్రీస్తు నామంలో వందనములు,

పాస్టర్ డి. యం. రుంఫి, మలావీ

# మెస్సయ్య

(1వ పేజీ తరువాయి)

కన్యక గర్భం ధరించడం ఈ అద్భుతాలలో ఒకటి. ఇందులోని విపరీతమైన విషయాన్ని గమనించండి: ఆయన పుట్టుక అసాధారణమైనదే ఐనా, ఆయన పెరుగుదల మాత్రం సహజమైనదే: (ఆయన మిగిలిన మానవులవలె) "పెరిగాడు", కాని "తండ్రి యెదుట" పెరిగాడు. అంటే యెహోవా సన్నిధిలో, ఆయన శక్తిలో, ఆయన కనుసన్నలలో మెస్సయ్య పెరుగుతాడన్నమాట. "ఎండు భూమిలోనుండి పెరిగిన లేతమొక్క" కావడం వల్ల మెస్సయ్య ఆయన ప్రకృతి సహజమైన పరిసరాలప్రభావంతో పెరగలేదు. "లేత" అంటే ఆయన పశ్చాత్తాపం చెందిన పాపులందరి యెడల దయతోను, వారు ఆత్మీయపెరుగుదలను కోరిన యెడల వారిపట్ల సహనంతోను ఉంటారని అర్థం. "మరి ఎవనివలనను రక్షణ కలుగదు. ఈ నామమునసే [యేసు నామమున] మనం రక్షణ పొందవలెను గాని, ఆకాశం క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏ నామమున రక్షణ పొందలేము" (అ. కా. 4:12) అందువల్ల మెస్సయ్య ఒక అమూల్యమైన పరిపూర్ణమైన మొక్క. ఇందుమూలంగా ఆయన ఈప్రపంచంలో అందరికన్న అమూల్యమైనవాడు. నిత్యజీవాన్నిచ్చేది ఆయన ఒక్కడే కాబట్టి, ఆయన అతి అమూల్యమైన పరిపూర్ణుడు. క్రీస్తు ఈ లోకంలో జీవించినప్పుడు దేవుడు క్రీస్తులో ఉన్నాడనే సత్యం వ్రాయబడినందుకు ప్రభువుకు స్తోత్రాలు. యేసు విత్తనంతో పోల్చబడ్డాడు. విత్తనం నాటబడినప్పుడు అది దాని జాతి మొక్కనే మొలిపిస్తుంది. అలాగే ఈ లోకంలో ఉన్న పరిశుద్ధులందరూ క్రీస్తువలె ఉంటారని క్రీస్తు చెప్పాడు. "నేను చేయు క్రియలు నాయందు విశ్వాసముంచు వాడును చేయును, వాటికంటె మరి గొప్పవియు అతడు చేయునని మీతో నిశ్చయంగా చెప్పుచున్నాను" అని ఆయన యోహాను సువార్త 14:12లో చెప్పాడు. క్రీస్తులోని దేవుడు మానవశరీరంలో నివసించడం మూలంగా ఇది జరుగుతుంది. త్రియేక దేవుని సన్నిధి ఆయన పరిశుద్ధులలో ఈ నాటికీ నివసిస్తూ, పనిచేస్తూ, క్రీస్తు వచ్చేవరకు కూడ పనిచేస్తూ ఉంటుంది.

ఇశ్రాయేలు ఆత్మీయ కరువు మధ్యలో, ఆత్మీయ చీకటనే కఠినత్వం, పాపం, అపనమ్మకాల మధ్యలో ఆయన పెరిగాడు.[4] ఈ పరిస్థితులున్నా ఆయన సాధారణమైన బాలుడిగా పెరిగాడు. ఆయన పరిపాలిస్తున్న రాజుగా ఒకేసారి ఈ ప్రపంచం మీదకి రాలేదు గానీ, దేవుని నియమప్రకారమైన సాధారణమైన, సెమ్మదైన, నిశ్శబ్దంగా పెరిగాడు.

ఆయన బాల్యంలోని ఆత్మీయతను గూర్చి, ఆయన రాకడను గూర్చి, ఆయన పెరుగుదలను గూర్చి దేవుడు ముందుగా మనకు చెప్పడం ఆశ్చర్యంగా లేదూ? మెస్సయ్య వచ్చినప్పుడు, ముందు చెప్పిన ప్రవచనాలన్ని పొల్లుపోకుండా జరిగాయి. ఒక పరిపాలిస్తున్న రాజువలే, శక్తితో, ఠీవితో, వైభవంతో మెస్సయ్య రాలేదు. అలా ఆయన రెండవ రాకడ ఉంటుంది.

"బాలుడు జ్ఞానంతో నిండుకొనుచు, ఎదిగి బలం పొందుచుండెను; దేవుని దయ [ఆయన శక్తి, ప్రాణం] ఆయనమీద నుండెను" (లూకా 2:40) అని క్రొత్త నిబంధన గ్రంథంలో బాలుడైన యేసును గూర్చి మనం చదివాం.

**(6) యెషయా 53:2లో ప్రవచించినట్లు మెస్సయ్య గొప్పతనాన్ని ఆయన తరంవారు చూసి మెచ్చుకోలేదు:** "అతనికి సురూపమైనను సొగసైనను లేదు. మనమతని చూచి, అపేక్షించునట్లుగా అతనియందు సురూపం లేదు." మెస్సయ్య వచ్చినప్పుడు ఒక గొప్ప రాజు, రాజకీయ సంస్కర్త కోసం ఎదురుచూసే ప్రజలు మెస్సయ్యను చూసి నిరాశచెందారు. ఆయన పరిశుద్ధత లోని అందాన్ని మనుష్యులు చూడలేకపోయారు. ఆయన వచ్చిన పనిని అర్థంచేసుకోలేక పోయారు. ఈ ప్రపంచపు ఆచారాల్ని ఆయన ఆచరించలేదు. ప్రవచనాల్ని అపార్థం చేసుకున్న ప్రజలకు యెహోవా సేవకునిలో ఎటువంటి ఆకర్షణ కనబడలేదు. మెస్సయ్య మొదటి రాకడలో ఆయన ప్రాణాన్ని "పాపపరిహారార్థ" బలిగా అర్పిస్తాడనే విషయం వారి ఆలోచనలకు అందలేదు. అందుకే:

**(7) ఆయన మనుష్యులచేత తృణీకరింపబడిన వాడును, విసర్జింపబడినవాడును ఆయెను.** యెషయా 53:3: "అతడు తృణీకరింపబడినవాడును ఆయెను. మనుష్యులవలన విసర్జింపబడినవాడును వ్యసనాక్రాంతుడుగాను వ్యాధి ననుభవించినవాడు గాను మనుష్యులు చూడనొల్లనివాడుగాను ఉండెను." "మనుష్యులవలన విసర్జింపబడినవాడు" అంటే పెద్దమనుష్యులవలన పై అధికారులవలన విసర్జింపబడినవాడని అర్థం. అంటే వాళ్ళ అధికారాన్నుపయోగించి యేసుని, ఆయన కార్యాల్ని సమర్థించిన అధికారులు బహుకొద్దిమందిమాత్రమే ఉన్నారు. క్రొత్తనిబంధన గ్రంథంలోని ఈ క్రింది వచనం ఈ సత్యాన్ని తెలుపుతుంది. "మీరుకూడ మోసపోతిరా? అధికారులలో గాని పరిసయ్యులలో గాని యెవడైనను ఆయన యందు విశ్వాసముంచెనా?" (యోహాను 7:47–48) అని పరిసయ్యులు వారి యొక్క అధికారులలో కొంతమందితో అన్నారు.

ఇటువంటి ప్రవచనాన్ని, అధికారులు **సమర్థించని** మెస్సయ్యను ఇవ్వడం సర్వశక్తిమంతుడు, సర్వం ఎరిగిన దేవుడు కాక ఇంకెవరివల్ల అవుతుంది? **అయితే, ఈ ప్రవచనంలోని సత్యాన్ని చరిత్ర పూర్తిగా దృఢపరచింది.**

**(8) యెషయా 53:3–4 ప్రకారం మెస్సయ్య శ్రమనొందిన వానిగాను, దేవుని చేత మొత్తబడినవా నిగాను ఎంచబడతాడు:** "వ్యసనాక్రాంతుడుగాను వ్యాధిననుభవించినవాడుగాను మనుష్యులు చూడనొల్లని వాడుగాను ఉండెను... అయినను మొత్తబడినవానిగాను దేవునివలన బాధింపబడినవానిగాను శ్రమనొందిన వానిగాను మనమతనిని ఎంచితిమి." మెస్సయ్య బాధతో నింపబడతాడనే సత్యం దీనివల్ల తెలుస్తుంది. అదేనిజంగా జరిగింది కూడ. మానవ పాపాల కోసం కరుణతో కూడిన శిక్ష పొందడంవల్లనేకాక ఆయన చెప్పిన సత్య వాక్కులను మనుష్యులు తిరస్కరించడంవల్ల కూడ యేసుని వేదన అధికమైంది. ప్రజలు తమ కోల్పోబడిన ఖండింపబడిన స్థితిలో కొనసాగుతూ ఆయన్ని రక్షకునిగా విసర్జించినపుడు ఆయన అంతులేని బాధను అనుభవించాడు. అధికారంలోను, గొప్పహోదాలోను ఉన్న వారు ఆయన నుండి ముఖాన్ని త్రిప్పుకున్నపుడు ఆయన బాధ మరి ఎక్కువయింది.[5] ఆయనను అమూల్యమైనవానిగా ఎంచక, విలువ లేని వానిగా ఎంచి, వారు ఆయనను ఎన్నిక చేయ లేదు. "ఆయన తన స్వకీయులయొద్దకు వచ్చెను. ఆయన స్వకీయులు ఆయనను అంగీకరింపలేదు" (యోహాను 1:11).

ప్రజలు ఆయనను "దేవునిచేత మొత్తబడిన" వానిగా ఎంచడం అన్నిటికన్న చెడ్డవిషయం. వారి పాపాలకు విడుదల కలిగించుటకొరకు ఆయన బాధలను అనుభవించాడనివారు తెలుసుకోలేకపోయారు. వారి రక్షణ నిమిత్తం తన్ను తాను "శాపగ్రస్తునిగా ఆయన చేసుకున్నారని" వారు తెలుసుకోలేకపోయారు. "క్రీస్తు మనకోసం శాపమై [శాపగ్రాహియై] మనల్ని ధర్మశాస్త్రంయొక్క శాపంనుండి విమోచించెను; ఇందును గూర్చి – మ్రాను మీద వ్రేలాడిన ప్రతివాడును శాపగ్రస్తుడు అని వ్రాయబడియున్నది" (గలతీ 3:13–14; ద్వితీ 21:23).

(తరువాయి భాగం వచ్చేసంచికలో)

4 మత్తయి 12:43; లూకా 11:24

5 మత్తయి 27:24; యోహాను 3:1–2

## యల్ సాల్వడోర్

> క్రీస్తునందు ప్రియమైన సహోదరుడా,
> ప్రభువైన యేసుక్రీస్తు నామమునందు మీకు, మీ సహచరులకు వందనాలు. ప్రియ సహోదరుడా, అద్భుతమైన సాహిత్యాన్ని పంపినందుకు కృతజ్ఞతలు. ఆ సాహిత్యం నాకెంతో ప్రోత్సాహకరంగాఉంది. నేను అనారోగ్యంతో బాధపడుతున్నపుడు, మీ సాహిత్యం నాకు స్వస్థత కలుగుటకు సహాయపడింది. నన్ను గుర్తుంచుకున్నందుకు కృతజ్ఞతలు.
> కీర్తన 133 దయచేసిచదవండి.
> ఏ. పి. యల్ సాల్వడోర్, సెంట్రల్ అమెరికా



ఆఫ్రికా లోని జాంబియా దేశంలో కిట్వే పట్టణం లో టోనీ అలామో క్రైస్తవ పరిచర్యలకు చెందిన అసోసియేట్ మినిస్టర్ ఆర్. కె. పాస్టర్ టోనీ అలామో గారి సాహిత్యాన్ని పంచుతున్నారు.

# భూకంపం

(4వ పేజీ తరువాయి)

బబులోను సామ్రాజ్యం, నాజీ జర్మనీ ప్రభుత్వాన్ని దేవుడు తీసుకొచ్చినట్లే పైన చెప్పబడిన వాటిని ఈ ప్రపంచ మంతటిమీదకు రానిస్తున్నాడు.[44] ఇది ఇంతకు ముందు చెప్పాను, ఇప్పుడు మళ్ళీచెప్తున్నాను: ఇటువంటి విపత్తులను ఆయన యూదులకే (దేవునిచే ఎన్నుకోనబడ్డ ప్రజలు) జరగనిస్తే, విగ్రహారాధనని ఇతర ఘోరమైన పాపాల్ని చేసే అన్యులకు ఆయన ఇంకేమి చేయగలరని మీరనుకుంటున్నారు? అంత్యక్రీస్తును ప్రపంచంలోని ప్రతిదేశంలోకి ప్రభువు రానిచ్చాడు.[45] "నాశనపాత్రుడు", "పాపపురుషుడు" (2థెస్స 2:3) అనబడిన అంత్యక్రీస్తు ఏక ప్రపంచ ప్రభుత్వం, తప్పుడు మతాలు, ప్రచారసాధనాల (మీడియా) తో ఏకీభవించే స్త్రీ, పురుషులు, పిల్లలతో కూడిన సమాజమే. దేవున్ని ఆరాధించి, సేవించే వారు క్రీస్తు శరీరమై ఉన్నట్లే, వీరు అంత్యక్రీస్తు యొక్క శరీరమై సాతానును ఆరాధిస్తూ, సేవిస్తూ ఉన్నారు.[46] క్రీస్తుకు చెందిన వారంతా క్రీస్తులో ఐక్యమై ఆయన ఏకైక శరీరానికి చెందుతారు. ఆయన మనలో ఉంటూ మనం ఆయన వారమై క్రీస్తు శరీరంగానూ, సంఘానికి క్రీస్తు శిరస్సుగాను ఈ భూమి మీద నివసిస్తున్నాడు.[47] మన ద్వారా దేవుని రాజ్యాన్ని ఆయన ఏర్పరచడానికి మనం తీరిక లేకుండా ఉన్నాం. "[ఆయన] రాజ్యము వచ్చును గాక, [ఆయన] చిత్తము పరలోకమందు నెరవేరుచున్నట్లు భూమిమీద నెరవేరును గాక" (మత్తయి 6:10).

అంత్యక్రీస్తుగా ఐక్యమైన ప్రజల సమాజం బుద్ధిపూర్వకంగా దేవునికి, ఈ ప్రపంచంలోని ప్రతిఖండంలోను ఉన్న దేవుని శరీరానికి (ఆయనకు ఆలయమైన నిజమైన పరిశుద్ధులకు) విరుద్ధంగా హేయభావాన్ని పుట్టిస్తుంది. సాతాను ఈ ప్రపంచాన్ని రోమ్ లోని అంత్యక్రీస్తు తరుపున, ప్రపంచమంతటా ఉన్న చెడిపోయిన రాజకీయ, మతాధికారులతో కలసి పరిపాలించడానికి అమెరికా సంయుక్తరాష్ట్రాల్ని ఆధునిక నాజీ జర్మనీగా అతివేగంగా మల్చుతున్నాడు. కానీ తన పరలోక రాజ్య స్థాపనకోసం పరమ కుమ్మరియైన దేవుడు తన ప్రజలను పరిశుద్ధాత్మ క్రమశిక్షణ ద్వారా మల్చుతున్నాడు. అంత్యక్రీస్తు యొక్క చెడిపోయిన రాజకీయ, మతాధికారులకు ఈ సంగతులు తెలుసు కాబట్టి వాళ్ళు దేవుని మీద ఆగ్రహపడుతున్నారు. వాళ్ళందరి తీర్పుకు, తీవ్రమైన వేదన, బాధతో కూడిన నిత్యనాశన సమయమాసన్నమైందని సాతానుకు, వాడి ప్రజలకు తెలుసు.[48]

"జాగ్రత్తగా నడుస్తూ జీవించమని దేవుని వాక్యం చెబుతుంది. "మెలకువగా ఉండమని" (మత్తయి 26:41) యేసుప్రభువు చెప్పారు. మీ హృదయాలలో ప్రవేశించమని ప్రభువును అడగండి. సమయం అతితక్కువగా ఉంది కాబట్టి పట్టుదలతో ప్రభువును సేవిస్తూ ఉండండి.[49] పశ్చాత్తాపానికి ద్వారం అతిసమీపంలో మూయబడ బోతుంది. "అన్యాయం చేయువాడు ఇంకను అన్యాయమే చేయనిమ్ము [చేయును], అపవిత్రుడైన వాడు ఇంకను అపవిత్రుడు గానే యుండనిమ్ము [యుండును], నీతిమంతుడు ఇంకను నీతిమంతుడు గానే యుండనిమ్ము [యుండును], పరిశుద్ధుడు ఇంకను పరిశుద్ధునిగానే యుండనిమ్ము [యుండును]" (ప్రకటన 22:11).

నులివెచ్చగాను, ఆత్మీయంగా చచ్చినవారుగాను ఉన్న క్రైస్తవులు శ్రమల గుండా వెళ్ళ కుండా ఎత్తబడరు. శ్రమదినములు అయిన వెంటనే గానీ ప్రభువు తన పరిశుద్ధులను తీసికెళ్ళడానికి రావడంలేదు.[50] కావాలంటే బైబిలు వాక్యాల్ని మీరే చదివి తెలుసుకోండి. ప్రస్తుతం మనం శ్రమల కాలంలో ఉన్నామని మీరెరుగరా? లేక ఈ సత్యాన్ని ఎరుగనంతగా సాతాను యొక్క గ్రుడ్డి నాయకుల చేత నీకు అంధత్వం కలుగ జేయబడిందా?

రోమా లో ఉన్న పోపును, అతని ప్రభుత్వాన్ని, అతని తప్పుడు మతాన్ని, అతని ప్రచార సాధనాల్ని (మీడియాని) సాతాను వాడుకుంటాడు.[51] వాళ్ళు అమెరికాలో ఉన్న సైనిక బలగాన్ని ప్రపంచంలోని వివిధ దేశాల్ని ఆక్రమించడానికి వాడుకుంటున్నారు. ఇది భూమి మీద తన బలాన్ని ప్రదర్శించడానికి సాతాను చేస్తున్న ఆఖరి ప్రయత్నం. ప్రభువు ఈ ప్రపంచాన్నీ, వాణ్ణీ అధిగమించారని వాడికి బాగా తెలుసు. సాతాను ఓడింపబడ్డాడు. వాడి ఆట కట్టబడింది. వాడి తప్పుడు మతం, ప్రభుత్వం, ప్రచారం, వాడి ప్రపంచ వ్యాప్త సమాజం మొత్తాన్ని త్వరలోసర్వశక్తిగల దేవుడు స్వయంగా తగలబెట్ట బోతున్నాడు.[52]

దేవుడు సాతాను యొక్క ప్రణాళికల్ని వేగంగా అరికట్టి, వాడికి ఎటువంటి సూచనల్ని ఇవ్వకుండా వాణ్ణి అకస్మాత్తుగా పరిసమాప్తం చేస్తాడని బైబిలు మనకు బోధిస్తుంది. మారుమనస్సు పొందని జనుల్ని సంధించడానికి, వారి వినాశనానికు, నిత్యనాశనానికి "రాత్రివేళ వచ్చు దొంగలాగ", మొదట "దేవుని గొర్రెపిల్ల" గా వచ్చిన యేసు ప్రభువు తిరిగివస్తాడు (1 థెస్స 5:2, యోహాను 1:29).[53] పాపులకు, వారి నాయకుడైన సాతానుకు ఎటువంటి విడుదల ఉండదు. "ఆపద వానిమీదకి హఠాత్తుగా వచ్చును. వాడు తిరగ లేకుండా ఆ క్షణమందే నలుగగొట్టబడును" (సామెత 6:15).

ఆ తెగుళ్ళు ఇక్కడ ఈపాటికే వచ్చి ఉన్నాయి.[54] నిన్ను ఎవరూ మోసపరచకుండా చూసుకో, మనం శ్రమల కాలంలో ఉన్నాం. వాటి నుండి నీకు విడుదల కలుగునట్లు నీవు ఎత్తబడలేదు, అవునా? ఈశ్రమల నుండి విడుదల కలుగుతుందనే అబద్ధం మోసపుప్రవక్తలు ఇప్పటికే చాలసార్లు చెప్పినా, నీవు ఈ శ్రమలనుండి ఎప్పటికీ బయట పడలేవు. గ్రుడ్డి ప్రజలారా, కళ్ళుతెరవండి. మీ గ్రుడ్డి నాయకుల మాట వినడం మానండి. నువ్వు గోతిలో అంటే నరకంలోనూ, అగ్నిగుండంలో పడద్రోయబడతావని దేవుని వాక్యంలో వ్రాయబడి ఉందని నీకు తెలియదా?[55] నేను ఈ సందేశాన్ని గత నలభై సంవత్సరాలుగా భోధిస్తున్నాను. వీటిలో కొన్ని విషయాలు ఇప్పటికే జరగటం మీరు చూడవచ్చు.

ఇశ్రాయేలు పాతనిబంధన కాలంలో దేవుడు చెప్పిన దాన్ని వినకపోవడం వల్ల, వారిని క్రూర దేశమైన బబులోను చేత చంపబడి, చెరపట్టబడి, ఆక్రమించబడేట్లు చేశారు.[56] ఇదే పరిశుద్ధాత్మ దేవుని క్రమశిక్షణ. ఇశ్రాయేలు రాజైన సౌలు దేవునికి అవిధేయుడైనపుడు, ఒక భయంకరమైన యుద్ధంలో ఇశ్రాయేలును నాశనం చేసి, రాజైన సౌలును, అతని కుమారుల్ని చంపమని ఫిలిష్తీయులకు ఆజ్ఞను, శక్తిని రెండిటిని దేవుడు ఇచ్చాడు.[57] ఇది పరిశుద్ధాత్మ దేవుని క్రమశిక్షణే ఉంది. ఏదేశమైనా, దేవుని, మెస్సయ్యను, దేవుని వాక్యాన్ని విసర్జించినపుడు, ఆదేశం మీదకి చావు, శోకం, అమాయక ప్రజల వధ సంభవించడం మనం చూస్తాం.[58] ఇది పరిశుద్ధాత్మ దేవుని క్రమశిక్షణే ఉంది. ఇశ్రాయేలులోను, మిగిలిన ప్రపంచంలోను ఘోరమైన సంఘటనలు జరుగుతూ ఉండటం మనకు ప్రతిరోజు కనబడుతూనే ఉంది. ఈ సంఘటనలు కూడ నిన్ను నీ పాపాల నిమిత్తం పశ్చాత్తాప పరచడం కోసం జరిగే పరిశుద్ధాత్మ ప్రభువు యొక్క క్రమ శిక్షణలోని భాగమే.[59]

నువ్వు పశ్చాత్తాపపడి, సువార్తను నమ్మినపుడు, నువ్వు ఎంతకాలంనుండి ఎటువంటి కష్ట పరిస్థితిలో జీవించినా దేవుడు దానిని త్వరగా మార్చి వేస్తాడు.[60] నీవు పశ్చాత్తాపపడితే సాతాను నీకు ఎటువంటి హానీ చెయ్యకుండా దేవుడు నీ చుట్టూ ఒక కంచెను నిర్మిస్తాడు.[61] ఈప్రపంచజనుల్ని రక్షించడానికి దేవుడు పంపిన ఒకే ఒక మెస్సయ్యను వారు అంగీకరించి స్వీకరించినపుడు ఈ శోకమయమైన సంఘటనలు ఆగిపోతాయి.[62]

**44** ద్వితీ 28:15, 25, 32–34, 36–37, 41–52, 64–68, 30:1–8, 31:17–18, 32:15–26, 28–31; 2 రాజులు 24:1–4, 8–16, 18–20; 2 దిన 36:5–21, యిర్మియా 5:15–17, 6:22–26, 25:1–11 **45** ప్రకటన 12:9, 13:3, 17:1–2, 18:23 **46** దానియేలు 7:23–25; ప్ర్కటన 13:1–8, 11–18 **47** కీర్తన 118:22; యోహాను 13:13; అ. కా. 2:36; 1 కొరింథి 11:3; ఎఫెస్సీ 1:10, 22–23, 2:20–22, 4:15, 5:23; కొలస్స 1:18, 2:10, 19 **48** 2 పేతురు 2:1–2; ప్రకటన 12:3–4, 9–10, 12, 20:1–3, 7–8, 10, 17:8, 19:11–21, 21:8, 27 **49** మత్తయి 24:22; లూకా 21:28–31; రోమా 13:11; యాకోబు 5:8; ప్రకటన 3:15–19

**50** మత్తయి 24:7–14, 21–31; 1 థెస్స 4:17–18; ప్రకటన 7:14–17, 20:4 **51** దానియేలు 7:7–8, 11, 19–25; యోహాను 8:44; 2 కొరింథి 11:13–15; 2 థెస్స 2:3–12; ప్రకటన 12:9, 13:1–8, 11–18, 16:13–14, 17–18, ఛ్. 17, 19:19–21, 20:8–10 **52** దానియేలు 7:3–12, 17–26; ప్రకటన 2:20–23, 14:9–11, 16:1–14, 17–21, అధ్యా. 17, 18:1–10, 15–19, 24, 19:1–3, 17–21, 20:10–15 **53** యెషయా 13:9–11; దానియేలు 2:29, 31–35, 40–45, 7:7–11, 17–18, 21–22, 25–27; 2 పేతురు 3:10; ప్రకటన 3:3, 16:15 **54** ప్రకటన 6:7–8, 8:5–13, అధ్యా. 9, 11:15, 18, 15:1, 6–8, 16:1–12, 17–21 **55** మత్తయి 15:14, అధ్యా. 23; యోహాను 3:19; 2 తిమోతి 3:1–5; తీతు 1:16; యాకోబు 4:4; ప్రకటన 22:19 **56** 2 రాజులు 22:16–17, 23:26–27, 24:1–4, 8–16, 18–20, 25:1–11; 2 దిన 36:5–8, 21; యిర్మీయా 6:19–25, 27:1–11 **57** 1 సమూ 15:1–3, 7–29, 28:4–8, 11, 14–19, 31:1–9 **58** కీర్తన 9:17, 66:3, 5, 7; సామెత 14:34; యెషయా 60:12; యిర్మీయా 18:7–10, 25:31–33; జెఫన్యా 3:6–8 **59** ద్వితీ 8:2–6; యోబు 5:17–20, 24, 23:10; కీర్తన 66:10–12, 94:12, 105:7, 16–21, 119:67, 75–76; సామెత 3:11–13; రోమా 8:16–18, 28–29, 35–39; హెబ్రీ 12:5–13; యాకోబు 5:10–11; 1 పేతురు 1:6–7, 9, 5:10; ప్రకటన 3:14–22 **60** లేవీ 26:40–42; ద్వితీ 4:26–31, 30:1–3, 8–10; న్యాయా 3:9–11, 15, 30, 4:3, 23–24, 6:7–8, 8:28, 10:10–16, 11:32–33; 2 దిన 7:14; నెహెమ్యా 1:9; యిర్మీయా 3:12–14, 19, 18:8; యెహెజ్కేలు 11:18–20, 18:21–23, 27–31, 33:10–12; దానియేలు 4:27; యోవేలు 2:12–18; యోనా 3:8–9 **61** కీర్తన 3:3, 9:9, 31:20, 23, 34:15, 17, 19–22, 37:17, 23–24, 28, 32–33, 41:1–3, 46:1, 5, 7, 50:15, 61:3, 6; యెషయా 32:1–2, 17–18, 48:18; యిర్మీయా 33:6 **62** యెషయా 12:1–2; యోహాను 3:16, 6:35, 14:27, 16:33; రోమా 5:1, 15:13, 33; ఎఫెస్సీ 2:11–20; కొలస్స 1:20–23; 2థెస్స 3:16

## వర్జీనియా

పాస్టర్ టోనీ అలామో,

ఆయన ఆజ్ఞాపించిన పని చేయుటలో దేవుడు మిమ్మలను ఆయన చేతులలో ఉంచుకోవాలని ఆశిస్తున్నాను. పాస్టర్ అలామో, మీ సాహిత్యాన్ని స్పానిష్ భాషలో పొందాలని ఆశిస్తున్నాను. వాటిలో ఒకదాన్ని చదివాను. దాని ప్రభావం నామీద చాల పనిచేసింది. వాటిలో ఉన్న సమాచారం అంతా దేవుని వాక్యంతో సరిపోయింది. వాటి నుండి నేను ప్రకటించడానికి నాకు కొన్ని సందేశాలు లభించాయి. కాబట్టి, మీ సాహిత్యాన్ని నాకు ప్రతినెలా పంపమని అడుగుచున్నాను. ఇది నా హృదయాన్ని, మనస్సును ఎంతగా ప్రభావింపచేసిందో మీకు తెలియదు. నాస్వంతంగా నేను ఆలోచించుకున్న విషయాలకు ఈసాహిత్యం నాహృదయానికి సాక్ష్యంఇస్తుంది. అయితే, మీకున్న జ్ఞానం నాకంటే ఎక్కువ. కాబట్టి నేను మీనుండి నేర్చుకోగల్గుతున్నాను.
ప్రభువు మిమ్మల్ని అపరిమితంగా దీవించును గాక!
జి. ఏ. పీటర్సుబర్గు, వర్జీనియా

యూదులు మిగిలిన ప్రతి ఒక్కరూ నేను వ్రాసిన మెస్సయ్య అనే పుస్తకాన్ని చదవాలి. నజరేయుడైన యేసే మెస్సయ్యని అనుమానం లేకుండా నిరూపించే వందలాది పాతనిబంధన ప్రవచనాలు ఈ పుస్తకంలో ఉన్నాయి. వాగ్దానం చేయబడ్డ మెస్సయ్య అయిన యేసు క్రీస్తు ప్రభువు ఈ ప్రపంచంలోకి వచ్చేశారనీ, ఆయన దేవుని ప్రతి ఆజ్ఞను నిర్వర్తించాడనీ, తన రక్తాన్ని కార్చడం ద్వారా మన పాపాలకు ప్రాయశ్చిత్తం చేసిన రక్షకునిగా తన్ను తాను సమర్పించుకున్నాడనీ, ఆయన మరణించి, సమాధి చేయబడి, నరకానికెళ్ళి, అక్కడినుండి లేపబడ్డాడనీ, అలా ఇంతకుముందు ఎవరూ చేయలేదనీ, ఇకముందు ఎవరూ చేయబోరనే పరమ నిదర్శనాన్ని ఈ పుస్తకం ఇస్తుంది.[63] ఆయన మృతుల్లోనుండి లేచి, ఐదు వందల మందికి పైగా సాక్షుల సమక్షంలో మహిమమేఘంలో పరలోకానికి ఆరోహణమయ్యాడు.[64] ఆయన మృతులలోనుండి లేచినపుడు పరిశుద్ధాత్మ ప్రభువు సన్నిధి ఎంత బలంగా ఉందంటే, అంతకు ముందు మృతులై అక్కడ సమీప స్మశానాల్లో సమాధి చేయబడ్డ పరిశుద్ధులెందరో సజీవులై మృతుల్లోనుండి లేచి, ఆ నగరంలో తిరుగుతూ వారు చనిపోకముందు వాళ్ళకు తెలిసిన బంధువులకు, స్నేహితులకు కనబడ్డారు.[65]

పరలోకం లోకి ఆరోహణమైన యేసు శ్రమల కాలం ముగిసిన వెంటనే తిరిగి భూమి మీదకి మరల రాబోతున్నాడు. "ఆ దినముల శ్రమ ముగిసిన వెంటనే చీకటి సూర్యుని కమ్మును, చంద్రుడు కాంతిని ఇయ్యడు, ఆకాశము నుండి నక్షత్రములు రాలును, ఆకాశమందలి శక్తులు కదిలింపబడును. అప్పుడు మనుష్యకుమారుని [యేసు ప్రభువు] సూచన ఆకాశమందు కనబడును. అప్పుడు మనుష్యకుమారుడు ప్రభావముతోను మహామహిమతోను ఆకాశమేఘారూఢుడై వచ్చుట చూచి, భూమి మీద నున్న సకల గోత్రముల వారు రొమ్ము కొట్టుకొందురు" (మత్తయి 24:29–30). ఆసమయమందు పరిశుద్ధాత్మప్రభువు ఈ భూమిమీద పుట్టిన ప్రతి ఒక్కరినీ మృతులలో నుండి లేపి, కొందరిని శాశ్వతజీవం లోనికి, మరికొందరిని శాశ్వతతీర్పు లోకి పంపుతారు.[66] "ఒక కాలము వచ్చుచున్నది. ఆకాలమున సమాధులలోనున్న వారందరు ఆయన శబ్దము విని, మేలు చేసినవారు జీవపునరుత్థానమునకును (పరలోకమందలి నిత్యజీవమునకు), కీడుచేసినవారు తీర్పుపునరుత్థానమునకును (నిత్యనరకంలో ఖండింపబడుటకు) బయటకు వచ్చెదరు" (యోహాను 5:28–29) అని యేసుప్రభువు చెప్పారు.

క్రీస్తు యొక్క మొదటి రాకడను గూర్చి మూడు వందలకు పైగా ప్రవచనాలున్న నా "మెస్సయ్య" పుస్తకం చైనీస్, తెలుగు, హీబ్రూ, ఇంగ్లీషు, స్పానిష్, ఫ్రెంచ్, ఇటాలియన్, జర్మన్, జపనీస్ వంటి వివిధ ప్రపంచ భాషల్లో ముద్రితమయింది.

ఇండోనేషియా, ఇండియా వంటి దేశ ప్రజలు, అలాగే ఫ్లోరిడా మిగిలిన ప్రపంచ ప్రజలు వాళ్ళ పాపజీవిత విధానాల్ని బట్టి భూకంపాలు, సునామీలు, తుఫానులు, రోగాలు, వివిధరకాలైన తెగుళ్ళ వలన వేదన పొందుతున్నారని, వీటన్నిటిని బట్టి వాళ్ళు బుద్ధితెచ్చుకుంటారని అనుకుంటాం.

దేవుడు తన నామం కంటే తన వాక్యాన్ని గొప్పచేసి ఉన్నాడు.[67] భక్తిహీనులైన ప్రజలు దేవుని వాక్యాన్ని, క్రీస్తు నామాన్ని, దేవుని నామాన్ని, దేవుని ప్రజల్ని (క్రీస్తు శరీరంలోని అవయవాలు) ఆర్పడానికి ప్రయత్నించినకొలదీ ఎక్కువ తెగుళ్ళు ఈ భూ ప్రజలమీదకు వస్తూ ఉంటాయి. దేవుడు మిక్కిలి వేడ్రంతో ఈ ప్రపంచభూతాల్ని కాల్చివేసేవరకు ఇవి జరుగుతూనే ఉంటాయి (2 పేతురు 3:10).[68]

సాతాను, వాడి తప్పుడు మతం, వాడి ప్రభుత్వం, వాడి ప్రచారకులు (మీడియా) ఎంత హింసాత్ములైనాసరే, వాళ్ళందరి కంటే దేవుడు ఆగ్రహుడు, శక్తివంతుడు గనుక వాడు, మిగిలిన వాళ్ళందరూ కలిసినా గాని దేవుని జయించలేరు.[69] వాళ్ళు దేవుణ్ణి, దేవుని వాక్యాన్ని, మరియు ఆయన ఆలయాన్ని (పరిశుద్ధుల్ని) ఆర్పివేయడానికి చేసిన వారి బుద్ధిహీనమైన ఆలోచనల్ని బట్టి వాళ్ళు నిత్యనరకంలో ఉన్నప్పుడు వాళ్ళపై వాళ్ళు కోప్పడ్తూ, ద్వేషించుకుంటూ ఉంటారు.[70]

ఈ వాటికన్ అవినీతి అడుగు లేని గొయ్యి వలే చాల గొప్పది. మార్టిన్ లూథరు, అబ్రహాం లింకను, (మోర్స్ కోడ్ కనిపెట్టిన) శామ్యూల్ మోర్స్, ఇంకా కొట్లాది ఇతరులు "సాతాను గృహము", "సాతాను మరుగుదొడ్డి", "అడుగులేని మురుగుతొట్టి" వంటి పేర్లతో వాటికన్ ను పిలిచారు.[71] "నేల లోపల నిర్మించబడిన మురుగు కాల్వల వలే వాటికన్ అధికారులు, వారి నాయకులు ఉన్నారు. వారి నాయకత్వం యొక్క ప్రతిఫలం దుర్నీతి, రోగాలు, చావును కలుగచేస్తాయి".[72] దీనివల్ల భూమి మీద తెగుళ్ళు వచ్చాయి. అయినాదేవుని వాక్యాన్ని తెలియని వాళ్ళు భూమి మీద ఈతెగుళ్ళను దేవుడు ఎందుకు రానిచ్చాడని ఆశ్చర్యపోతూ ఉంటారు.

హవ్వ దేవుని నమ్మక సాతానును నమ్మినందుకు రక్షింపబడని ప్రపంచజనాభా మొత్తం చనిపోవాల్సివచ్చింది.[73] హవ్వ సాతానుకు విధేయురాలైనందున నిత్యమరణం, నరకం, నిత్యం మండే అగ్నిగుండం మనకు తగిలే తెగుళ్ళలో ఒకటై యున్నది. కాని, మనం పశ్చాత్తాపపడితే, మనం మరణించినా, పరలోకంలో తండ్రియైన దేవునితోను, కుమారుడైన యేసుప్రభువుతోను, పరిశుద్ధాత్మప్రభువుతోను నిత్యజీవాన్ని గడుపుతాం.[74] ఈ ముగ్గురూ ఒక్కరే.[75] తండ్రియైన దేవుడు, కుమారుడైన దేవుడు, పరిశుద్ధాత్మ దేవుడు, మరియు క్రీస్తు వధువు అయిన ఆయన పరిశుద్ధుల సంఘం నలుగురూ ఒకటౌతారు.[76] మనందరం "క్రీస్తునందు ఏకమవుతాం" (గలతీ 3:28).

(తరువాయి భాగం 8వ పేజీలో)

**63** కీర్తన 16:9–10; దానియేలు 9:25; మత్తయి 12:40, 16:4, 21, 20:18–19, 27:50–54; యోహాను 4:25–26, 29, 8:28–29, 17:4; అ. కా 2:22–27, 29–36, 3:18; రోమా 1:3–4, 5:6–21, 8:34; 1 కొరింథి 15:3–6; 2 కొరింథి 5:21; ఎఫెసీ 1:18–23; ఫిలిప్పీ 2:5–11; 1 తిమోతి 3:16; హెబ్రీ 2:9–10, 14–18, 4:15, 7:24–27, 9:11–18, 22–28, 10:4–14, 12:1–2; 1 పేతురు 1:18–19; ప్రకటన 5:1–10 **64** మార్కు 16:1–19; అ. కా. 1:1–11; 1 కొరింథి 15:3–6; ఎఫెసీ 4:8–10; హెబ్రీ 9:24 **65** మత్తయి 27:50–53 **66** యోబు 19:25–27; దానియేలు 12:2–3; మత్తయి 24:30–31; యోహాను 5:28–29; ప్రకటన 11:18, 20:12–15 **67** కీర్తన 138:2 **68** కీర్తన 50:3–4; దానియేలు 7:9–10; 2 థెస్స 1:7–8; 2 పేతురు 3:3–7, 10–12; ప్రకటన 6:15–17, అధ్యా. 9, 11:15, 18, 15:1, 6–8, 16:1–12, 17–21, 18:1–13, 20:4, 7–10 **69** కీర్తన 2:1–5, 9–12, 21:8–13, 46:6–10; యెషయా 34:1–11, 66:15–16; యిర్మీయా 10:10, 30:23–24; నహూము 1:2–6, హెబ్రీ 12:29; ప్రకటన 2:22–23, 6:1–4, 8, 12–17, 14:9–11, 15:1, 6–8, 16:1–11, 17–21, 17:1, 18:1–11, 15–24, 19:1–3, 17–21, 20: 7–15, 21:8 **70** మత్తయి 3:12, 13:41–42, 49–50, 22:11–14, 25:31–33, 41–46; మార్కు 3:29, 9:43–48; లూకా 3:17, 16:19–31; హెబ్రీ 10:26–27; 2 పేతురు 2:17; యూదా 5–7, 12–13; ప్రకటన 14:9–11, 19:20, 20:10–15, 21:8

**71** రోమ్ సంఘంలో 50 సంవత్సరాలు, చార్లెస్ చినిక్వి, అధ్యా. 60–61; www.RemnantofGod.org; 16వ శతాబ్ధపు సంస్కరణ చరిత్ర, జె. హెచ్. మెర్లె డి' ఆబిగ్నె; అమెరికా సంయుక్త రాష్ట్రాల స్వాతంత్ర్యం పై విదేశీ కుట్ర, సామ్యూల్ మోర్స్, క్రోకర్ వ బ్రూస్టర్, 1835; జాన్ ఆడమ్స్ నుండి ప్రెసిడెంట్ థామస్ జెఫర్సన్‌కు వ్రాయబడిన ఉత్తరము; వాటికన్ నుండి వచ్చిన హంతకులు, ఎరిక్ ఫెల్ప్స్; రోము మరియు బైబిలు, డేవిడ్ డబ్ల్యు. క్లౌడ్; పట్టబడిన ప్రజాస్వామ్యం, సి.టి. విల్‌కాక్స్; బట్టబయలు చేయబడిన వాటికన్, పౌల్ యల్. విలియమ్స్; ఇదిగో ఒక పాలిపోయిన రంగు గల గుర్రము, విలియమ్ కూపర్ **72** ఫెడినాన్డో పెట్రుచెల్లి డెల్ల గట్టిన, అమెరికా లేక రోమ్, క్రీస్తు లేక పోప్, జాన్ యల్. బ్రాన్డ్, పే. 378 **73** ఆది 2:16–17, అధ్యా. 3; రోమా 5:12–18; 1 కొరింథి 15:22, 47; 2 కొరింథి 11:3; 1 తిమోతి. 2:12–15 **74** మత్తయి 25:46; లూకా 18:30; యోహాను 3:15, 5:24–25, 29, 10:10; రోమా 2:7, 6:23; 2 కొరింథి 6:9; గలతీ. 6:8; 1 యోహాను 5:12 **75** ఆది 1:1–2, 26; నెహెమ్యా 9:6; కీర్తన 33:6–9; యెషయా 9:6; మత్తయి 1:23, 28:18; యోహాను 1:1–3, 10–14, 4:23–24, 8:16, 10:30, 37–38, 12:44–45, 14:6–11, 13, 18, 20, 23, 15:26, 17:21–22; కొలస్స 2:9–10; 1 తిమోతి 3:16; 1 యోహాను 2:23, 5:7, 20; ప్రకటన 19:13 **76** యోహాను 14:6–11, 13, 18, 20, 23, 17:21–22; 1 కొరింథి 8:6; హెబ్రీ 2:10; 1 యోహాను 5:7, 20; ప్రకటన 22:16

## ఘనా

ప్రియమైన పాస్టరు గారు,

ప్రభువైన యేసుక్రీస్తు నామంలో మీకు వందనాలు. మీ కుటుంబం, మీ సేవ ఎలా ఉంది? కుశలమని తలుస్తాను. నేను ఘనా లోని వోల్టా ప్రదేశం నుండి వ్రాస్తున్నాను. నేను మీకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. నాస్నేహితుడొకడు జనవరి 16, 2003 న మీసాహిత్యాన్ని చదవమని నాకిచ్చాడు. అది చదివిన తర్వాత, సృష్టికర్త అయిన దేవుని ఆరాధించుటకు చర్చి కెళ్ళమని ఏదో తెలియని భావం నామనసుకు తోచింది. వెంటనే, చర్చికెళ్ళడం ప్రారంభించాను. అప్పటినుండి శ్రద్ధగా చర్చికెళ్తున్నాను. పాస్టరు గారూ, నేను పూర్తిగా పశ్చాత్తాపం చెంది, నన్ను నేను తిరస్కరించుకొని, సిలువనెత్తుకుని యేసును వెంబడిస్తున్నానని నిర్ధారణగా చెప్పగలను. నాలోని నిరీక్షణలేని ధృక్పధాన్ని నిరీక్షణతో కూడిన ధృక్పధంలోకి పూర్తిగా మార్చుకున్నాను. ప్రజలు మరణంలోనుండి నిత్యజీవంలోకి మారునట్లు మీరు చేస్తున్న కార్యాన్ని బట్టి దేవునికి కృతజ్ఞతలు చెల్లించుకుంటున్నాను.

పాస్టరు గారూ, మీ మూలంగానే నేను రక్షింపబడ్డాను. బైబిలు చదవడంఅంటే నాకు ఇష్టం. కానీ నాకు బైబిలు లేదు. కాబట్టి, దేవుని కృప చేత నాకు ఒక బైబిలును, బైబిలు నిఘంటువును, "మెస్సయ్య" అనే పుస్తకాన్ని, ఇతరులకు పంచడానికి కొంత సాహిత్యాన్ని పంపగలరు. నామీద దయ చూపి ఇవన్ని పంపగలరు. దయచేసి వీటిని త్వరలో పంపగలరని ఆశిస్తున్నాను. మిమ్మల్ని మీ సేవను దేవుడు దీవించును గాక! ఆమేన్. మీకు కృతజ్ఞతలు తెలుపుతూ ఇంతటితో ముగిస్తున్నాను.

మీ భవదీయుడు,

ఎ. యఫ్. వోల్టా ప్రదేశం, ఘనా

## క్యూబా

ప్రియమైన అంతర్జాతీయ పాస్టర్ అలామో,

దేవుడు మిమ్మల్ని మీ సేవను బహుగా దీవించును గాక! దేవుడు నా చేతుల్లోకి రావడానికి అనుమతించిన మీ వార్తాపత్రికను చదివి చాల ఆనందించాను. మాచర్చి లోని ఒక సహోదరి ఈ పత్రికను నాకు ఇచ్చారు. ఇది నాకు చాల సహాయపడింది. మీ సాహిత్యం నిజంగా పరిశుద్ధాత్మ చేత ప్రేరేపించ బడింది. నేను మెరుగ్గా దేవుని సేవ చేయడానికి నాకు సహాయపడింది. నాపేరు ఎ. ఆర్. నన్ను నేను ప్రభువుసేవకు సమర్పించుకున్న ఒక ఇవాంజలిస్టును. క్రైస్తవ సాహిత్యాన్ని, బైబిళ్ళను, మీరు వ్రాసిన "మెస్సయ్య" అనే పుస్తకాన్ని నాకు పంపి నాసేవ లో సహాయపడగలరని ఆశిస్తున్నాను. ఇవి మాకు దేవుని వాక్యం అర్ధం చేసుకోవడంలో మిక్కిలి సహాయపడగలవు. ఆత్మల్ని రక్షణలోకి నడిపించడంలో కూడ ఇవి చాల సహాయపడగలవు. మీ నిమిత్తం, మీ సేవ నిమిత్తం దేవునికి కృతజ్ఞతలు. మీ సేవను దేవుడు బహుగా దీవించును గాక! మీ సమాధానం కొరకై ఎదురు చూస్తాను.

క్రీస్తునందు మీ సహోదరి,

ఎ. ఆర్. హవానా, క్యూబా

# భూకంపం

(7వ పేజీ తరువాయి)

దేవుడు ఈ కాలంలో తెగుళ్ళ మీద తెగుళ్ళను పంపుతున్నాడు, వాటిని ఎన్నటికి ఆపడు. ఐగుప్తును, వారి సైన్యాన్ని తెగుళ్ళు పంపుతూ నాశనం చేస్తూ, ఇశ్రాయేలీయుల్ని కాపాడినట్లు ఆయన తన పిల్లలను ఈ మహాశ్రమలనుండి కాపాడతాడు.[77] నీవు క్రీస్తుకు చెందితే, ఈ శ్రమకాలాన్నిబట్టి నువ్వు భయపడ వలసిన పనిలేదు. మోషే రోజుల్లో హెబ్రీయులకు ఐగుప్తులో ఆశ్రయిమ్మిచ్చినట్లు, నీకు కూడ దేవుడు ఆశ్రయమిస్తాడు.[78] కాని తప్పుడు ప్రవక్తలు ఇచ్చే తప్పుడు ప్రవచనాలు ఎక్కువయ్యేకొలదీ, నువ్వూ వాళ్ళలో ఒకడవైతే నీ మీద, ఈ ప్రపంచం మీద తెగుళ్ళు కూడ ఎక్కువవుతాయి.[79] ప్రతిరోజు ఇపుడు జరుగుతూ ఇకముందు జరగ బోయే దేవుని ఉగ్రత నుండి నిన్ను తప్పించాలని ఇచ్చే దేవుని హెచ్చరికేగానీ, నిన్ను ఖండించాలని ఇచ్చే సందేశం కాదిది. నువ్వు పశ్చాత్తాపపడక పోతే, ఈ ఉగ్రత కు గురయ్యేది తర్వాత నువ్వే కావచ్చు.

వాటికన్, ప్రపంచ ప్రభుత్వం, మీడియా ద్వారా సాతాను రూపొందించిన వాళ్ళ స్వంత అభిప్రాయాలతో జీవించడం వల్ల ప్రపంచానికి ఏమి సంభవించిందో చూశావు కదా. సత్యము నీకు తెలుసునని నువ్వెంతనుకున్నా కానీ, “నేనే [పరలోకానికి] మార్గమును, **సత్యమును**, జీవమును” (యోహాను 14:6) అని యేసు ప్రభువు చెబుతున్నాడు. క్రీస్తుద్వారా కాక మరే ఇతర మార్గం ద్వారానైనా పరలోకంలో ప్రవేశించడానికి ప్రయత్నించేవారందరు “దొంగలు, దోచుకునేవాళ్ళుగా” ఉన్నారు; ఏ దొంగ, దోచుకునేవాడు దేవుని రాజ్యంలో ప్రవేశించడు (యోహాను 10:1).[80]

దేవుని వాక్యం ప్రకారం పరిస్థితులు ఇంకా క్షీణిస్తాయే గానీ, ఇంతకంటే మెరుగు పడవు.[81] ఇపుడే నీ పాపాల నిమిత్తం పశ్చాత్తాపపడటం చేత ఈ రోజు భూమి మీద నీకు కలిగే ప్రతి భయంకర పరిస్థితి (“ఇది శోకాలకు ఆరంభం మాత్రమే”) నుండి తప్పించుకోగలవు (మత్తయి 24:8).[82] ఈ ప్రపంచ వ్యవస్థ మీ మనసుల్లో నాటిన సాతాను ఆలోచనల్ని, అభిప్రాయాల్ని మరచిపొండి. మీ ఆత్మలు రక్షింపబడునట్లు ఇపుడే మోకాళ్ళూని యేసును మీ హృదయాల్లోకి రమ్మని ఈ క్రింది ప్రార్ధన తో అడగండి:

77 నిర్గమ అధ్యా. 7–12, 13:17–22, 14 78 నిర్గ 8:22, 11:7; కీర్తన 9:9, 31:20, 23, 41:1–3, 61:3, 97:10; సామెత 14:26; యెషయా 59:19; 2 థెస్స 3:3; 1 పేతురు 3:12–13 79 ప్రకటన 14:9–11, 16:1–11, 17–21, 18:1–8

80 యోహాను 10:7–10, 14:6; అ. కా. 4:12 81 మత్తయి 24:21–22; 2 తిమోతి 3:13; ప్రకటన 8:7–12, 9:1–11, 13–19, 16:2–4, 8–14, 17–21 82 2 దిన 7:14; కీర్తన 34:18; సామెత 1:22–23, 28:13; యెషయా 55:6–7; యిర్మీయా 3:12–14, 7:5–7, 26:13; యెహెజ్కేలు 18:21–23, 30–32

## ప్రార్ధన

**నా ప్రభువా, నాదేవా! పాపిని నాపై దయ చూపు.[1] యేసు క్రీస్తు జీవంగల దేవుని కుమారుడని నమ్ముచున్నాను.[2] ఆయన సిలువపై మరణించి, నాపాపాలన్నిటికి క్షమాపణ కొరకై ఆయన ప్రశస్థమైన రక్తాన్ని చిందించాడని నమ్ముచున్నాను.[3] పరిశుద్ధాత్మ యొక్క శక్తితో దేవుడు యేసును మృతులలో నుండి లేపాడనియు,[4] ఆయన ఈ క్షణమందు దేవుని కుడి భుజం వలే శక్తికలిగి కూర్చుని ఈ నా ప్రార్ధనను, నా పాపాల ఒప్పుదలను వింటున్నాడని నమ్ముచున్నాను.[5] యేసుప్రభూ, నాహృదయద్వారాన్ని తెరిచి, నా హృదయంలోకి రమ్మని నిన్ను ఆహ్వానించుచున్నాను.[6] కల్వరి వద్ద సిలువలో నాస్థానంలో నువ్వుండి చిందించిన నీ ప్రశస్థమైన రక్తములో నా కుళ్ళిపోయిన పాపాల్ని కడిగివెయ్యి.[7] యేసు ప్రభూ, నువ్వు నన్ను ప్రక్కకు త్రోసివెయ్యక, నా పాపాల్ని క్షమించి నా ఆత్మను రక్షిస్తావని నీ వాక్యమైన బైబిలు చెబుతుంది కాబట్టి ఇది నువ్వు చేస్తావని నాకు తెలుసు.[8] నన్నేకాదు, నువ్వెవరినీ ప్రక్కకు త్రోసివెయ్యవని నీ వాక్యం చెబుతుంది.[9] అందుకే నా ప్రార్ధనను నువ్వు విన్నావనీ, దానికి సమాధానమిచ్చావనీ, నేను రక్షింప బడ్డాననీ నాకు తెలుసు.[10] యేసుప్రభూ, నా ఆత్మను రక్షించినందుకు నీకు కృతజ్ఞతాభివందనాలు. నువ్వు ఆజ్ఞాపించినట్లు చేస్తూ ఇకముందు పాపాలు చెయ్యకుండా నీకు కృతజ్ఞత చూపిస్తాను యేసుప్రభూ.[11]**

1 కీర్తన 51:5; రోమా 3:10–12, 23 2 మత్తయి 26:63–64, 27:54; లూకా 1:30–33; యోహాను 9:35–37; రోమా 1:3–4 3 అ. కా. 4:12, 20:28; రోమా 3:25; 1 యోహాను 1:7; ప్రకటన 5:9 4 కీర్తన 16:9–10; మత్తయి 28:5–7; మార్కు 16:9, 12, 14; యోహాను 2:19, 21, 10:17–18, 11:25; అ. కా. 2:24, 3:15; రోమా 8:11; 1 కొరింథి 15:3–7 5 లూకా 22:69; అ. కా. 2:25–36; హెబ్రీ 10:12–13 6 1 కొరింథి 3:16, ప్రకటన 3:20 7 ఎఫెస్సీ 2:13–22; హెబ్రీ 9:22, 13:12, 20–21; 1 యోహాను 1:7; ప్రకటన1:5, 7:14 8 మత్తయి 26:28; అ. కా. 2:21, 4:12; ఎఫెస్సీ 1:7; కొలస్స 1:14 9 మత్తయి 21:22; యోహాను 6:35, 37–40; రోమా 10:13 10 హెబ్రీ 11:6 11 యోహాను 5:14, 8:11; రోమా 6:4; 1 కొరింథి 15:10, ప్రకటన 7:14, 22:14

ఈ ప్రార్ధన ద్వారా నువ్వు రక్షణ పొందావు, కానీ ఇది దేవుని రక్షణలో ఎదగడానికి ఎక్కవలసిన ఐదుమెట్లలో మొదటిది. రెండవ మెట్టు ఏమంటే, నిన్ను నీవు ఉపేక్షించుకుని ప్రతి రోజు నీ సిలువనెత్తుకుని నడవటం, ఎందుకంటే నీవు చెయ్యాలనుకున్న పాప సంబంధమైన ఈలోక కార్యాలు చేయక, దేవుడు చెయ్యమంటున్న కార్యాలు చేయడానికి. క్రీస్తు మరణించి పాతిపెట్టబడినట్లే, మనం వీటన్నిటిని చంపి పాతిపెట్టాలి. ఆదాము యొక్క పాపభరిత జీవితం నుండి క్రీస్తు యొక్క పాపరహిత జీవితంలోనికి పునరుత్థానం చెందడం మూడవ మెట్టు. దేవుడిచ్చిన అధికారాన్ని అందుకునే స్థాయికి నువ్వు ఎదగడం నాల్గవమెట్టు. భూమిమీదకు పరలోకరాజ్యాన్ని తీసుకొచ్చే ఉద్దేశ్యంతో దేవుడిచ్చిన అధికారాన్ని ఉపయోగించడం ఐదోమెట్టు. దేవుని వాక్యాన్ని నువ్వు బాగా నేర్చుకోవాలి, అటు తర్వాత దేవుని వాక్యానికి లోబడి అది చెప్పినట్లు చెయ్యాలి. అప్పుడు సంఘం, ప్రపంచం, నీవు దేవుని వాక్యానికి, దేవుని క్రమానికి, ఆయన అధికారానికి లోబడటాన్ని చూస్తుంది.

ప్రభువుకు స్తోత్రములు. దేవుడి నీకు మెండుగా ప్రతిఫలమిచ్చునుగాక!

పాస్టర్ టోనీ అలామో


పాస్టర్ అలామో సాహిత్యం, మరియు “మెస్సయ్య” గ్రంధం చాలా భాషల్లో లభ్యమవుతున్నాయి.

పాస్టర్ టోనీ అలామో గారి రేడి యో ప్రసారాలు అమెరికా సంయుక్త రాష్ట్రాలు, కెనడా, మరియు ప్రపంచమంతటా వినవచ్చు. మీ ప్రాంతంలో పాస్టర్ అలామో గారి రేడియో ప్రసారం ఏ స్టేషన్లో జరిగేది తెలుసుకోటానికి దయచేసి info@alamoministries.com కు ఈమెయిల్ చేయండి లేక (479) 782-7370 కు ఫోన్ చేయండి. పాస్టర్ టోనీ అలామో గారి వెబ్ సైట్ www.alamoministries.com ను దర్శించండి లేక ఆయన ప్రసంగాలను www.wmqm1600.com లో వినండి.

యేసు క్రీస్తు కొరకు ఆత్మలను సంపాదించండి. పాస్టర్ అలామో గారి సౌవార్తిక సాహిత్యం మరియు టేపులను పంచండి. వివరాలకు info@alamoministries.com కు ఈమెయిల్ చేయండి లేక 479-782-7406 కు ఫాక్స్ చేయండి.



**Tony Alamo, World Pastor, Tony Alamo Christian Ministries Worldwide • P.O. Box 6467 • Texarkana, Texas 75505 USA**

**24 గంటలు ప్రార్ధన మరియు సమాచారం ఫోన్ నెంబరు: (479) 782-7370 • ఫాక్స్: (479) 782-7406**

**www.alamoministries.com**



ప్రభువును తమ హృదయం, ఆత్మ, మనస్సు, మరియు బలమంతటితో నిజంగా సేవించాలనుకొనేవారికి అవసరమైన నివాసం, ఇతర అవసరతలను టోనీ అలామో క్రైస్తవ పరిచర్యలు తీరుస్తాయి.

**ఈ క్రింది ప్రదేశాల్లో ప్రతి సాయంత్రం 8 గంటలకు, మరియు ఆదివారం సాయంత్రం 3 గంటలకు ఆరాధన కార్యక్రమం జరుగును.**

**లాస్ ఏంజిలస్ ప్రాంత సంఘం: 13136 Sierra Hwy., Canyon Country, California 91390**

**అర్కన్సాస్ లోని సంఘం: 4401 Windsor Dr., Fort Smith, Arkansas 72904**

ఎలిజబెత్, న్యూజెర్సీలోనూ, టెక్సార్కానా, ఆర్కన్సాస్‌కు దక్షిణంగా 15 నిమిషాల దూరంలో కూడా ఆరాధనకార్యక్రమాలు జరుపబడును.

ఆరాధనకార్యక్రమాలు జరిగే స్థలం తెలిసికోవడానికి ఫోన్ చేయండి. **ప్రతి ఆరాధన కార్యక్రమం తర్వాత భోజనం ఏర్పాటు చేయబడును.**

**ఆరాధనకార్యక్రమాలకు రావడానికి ఈ క్రింది ప్రదేశంనుండి ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించబడును (తిరుగు ప్రయాణ ఏర్పాటుకూడా కల్పించబడును):**

ప్రతిరోజూ సాయంత్రం 6:30 కు, ఆదివారం మధ్యాహ్నం 1:30, మరియు సాయంత్రం 6:30 కు, హాలీవుడ్ బులవార్డ్, హైలాండ్ అవెన్యూ, హాలీవుడ్, కాలిఫోర్నియా (Hollywood Blvd. & Highland Ave., Hollywood, California)

**పాతనిబంధనలోని 333 పైగా ప్రవచనాలు యేసు జీవితంలో ఎలా నెరవేరిందీ చూపుతో పాస్టర్ అలామో రాసిన “మెస్సయ్య” అనే పుస్తకం గురించి అడగండి.**

**ప్రసంగాలు CD లేక టేపులో కూడా లభ్యమవుతున్నాయి.**

**ఈ సాహిత్యం సరైన రక్షణ ప్రణాళికను తెల్పుతుంది (అ.కా. 4:12). దీన్ని పారవేయకండి, ఇతరులకు అందించండి.**

**టోనీ అలామో సాహిత్యమంతా ఉచితంగా లభ్యమౌతుంది, అమ్మకానికి కాదు.**

**ఎవరైనా ఈ సాహిత్యాన్ని మీకు అమ్ముతుంటే, దయచేసి (479) 782–7370 కు మాకు బిల్లు చేస్తూ ఫోన్ చేయండి.**

ఇతర దేశాల్లో ఉన్న మీరు ఈ సాహిత్యాన్ని మీ స్వంత భాషల్లోకి తర్జుమా చేయాలని ప్రోత్సాహపరుస్తున్నాం. మీరు దీన్ని తిరిగి ప్రచురిస్తే, దయచేసి ఈ కాపీరైట్, రిజిస్ట్రేషన్ సమాచారాన్ని పొందుపరచండి.

© కాపీరైట్ ఏప్రిల్ 2005. సర్వహక్కులు వరల్డ్ పాస్టర్ టోనీ అలామోవి. ® రిజిస్టర్డ్ ఏప్రిల్ 2005 (Tony Alamo Christian Ministries Worldwide is a division of Music Square Church, Inc.)


Telugu—Volume 05900—*Earthquake*